4 పేజీలు 7 నయాపైసలు ANDHRA JANATHA

200167

HYDERABAD REGD. NO. H. 634

ఆంధ్రజనత

హైద్రాబాద్, మంగళవారం 15-12-1959

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

సంపుటి 5 సంచిక 171

విధి విధానం!

రాయపూర్, డిసెంబర్ 14

దేవర్గా నియోజకవర్గంలో నేడు జరుగుతున్న ఉప ఎన్నికలో పాల్గొనడానికి ఉత్సాహంగా పోతున్న వోటర్ల ఊరేగింపు, వారినాయకుడు దారిలో మరణించడం వల్ల విషాదంతో స్మశానవాటికకు చేరుకుంది. గుర్రంమీద ఈ ఊరేగింపుకు ముందు వెడుతున్న నాయకుడు గుండెపోటువల్ల హఠాత్తుగా మరణించాడు. వారంతా వోటింగు కార్యక్రమానికి స్వస్తిచెప్పి తమ నాయకునికి దహన క్రియలు జరిపి తిరిగి వెళ్ళారు.

పరిశుభ్రమైన, సుచిరకరమైన శాకాహార భోజనమునకు, సౌకర్యవంతమైన వసతులకు

సుఖ నివాస్

భోజన, వసతి సౌకర్యములు, రెస్టారెంట్

రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.

ఫోన్ నెం: 74047

[Siraj]

స్వయం సమృద్ధ స్వపరిపాలనా సంస్థలుగా పంచాయతీలు

స్థానిక సంస్థల ఉద్యోగుల వేతనాలు

నేడే అసెంబ్లీలో మంత్రి ప్రకటన

హైద్రాబాద్, డిసెంబర్ 14

స్థానిక సంస్థల ఉద్యోగులకు సంబంధించిన, వేతనాల కమిటీ 2వ నివేదికపై అసెంబ్లీలో రేపు (15వ తేదీ) ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రకటన చేస్తారని స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నేడు ప్రకటించారు.

ఈ విషయంపై రేపు ఉభయ సభలలో ప్రకటన చేస్తానని శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడు ఎగువ సభలో ప్రకటించారు. ప్రభుత్వ నిర్ణయాలు 15,000 నుంచి 20,000 వరకు ఉన్న స్థానిక సంస్థల ఉద్యోగులకు సంతృప్తిని కలిగిస్తాయని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

రాష్ట్ర మునిసిపల్, స్థానిక సంస్థల ఉద్యోగుల సమ్మె ప్రయత్నాలపై చర్చ జరపాలని కోరుతూ స్వతంత్ర సభ్యుడు శ్రీ పి. శ్రీరామమూర్తి ఒక వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించ దలచారు. మంత్రి ప్రకటన అనంతరం ఆయన ప్రతిపాదించ లేదు.

రాష్ట్రంలో పంటల పరిస్థితి

గురువారం నాడు అసెంబ్లీ చర్చ

హైద్రాబాద్, డిసెంబర్ 14

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో "పంటల కొరత పరిస్థితి" 17వ తేదీ చర్చకు వస్తుంది. ఈ విషయమై చర్చకు ప్రత్యేకంగా ఒక్క రోజు కేటాయించటానికి ప్రభుత్వం నిశ్చయించింది. అందువల్ల ఈ విషయమై ఈ రోజున ప్రతిపాదింప దలచిన మూడు వాయిదా తీర్మానాలను స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు గారు త్రోసి వేశారు.

కౌన్సిల్ సమావేశాలు ప్రారంభం

హైద్రాబాద్, డిసెంబర్ 14

ఆంధ్రప్రదేశ్ ఎగువసభ శీతాకాల సమావేశాలు నేడు ప్రారంభమైనాయి. ప్రశ్నోత్తరాల సమయం అనంతరం రెవెన్యూ మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి ఆంధ్ర ఈనాముల బిల్లును ప్రవేశ పెట్టారు. తమకు తగినంత ముందుగా తెలియ జేయటం జరగ లేదని సభ్యులు అభిప్రాయ పడినమీదట బిల్లుపై చర్చ రేపటికి వాయిదా వేయబడింది. సభ రేపు సాయంకాలం 4 గంటలకు సమావేశం జరుపుతుంది.

కలకత్తా, డిసెంబర్ 14

తమ కోరికలను తీర్చనందుకు నిరసనగా పశ్చిమ బెంగాల్ జనుము కార్మికులు రెండు లక్షల మంది నేడు సమ్మె చేశారు.

రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు ప్రతిపాదన

స్థానిక పనుల నిమిత్తం కొత్త పన్నులువిధించే అధికారం, సభ్యుల పదవీ కాలం పొడిగింపు

హైద్రాబాద్, డిసెంబర్ 14

గ్రామ జీవితానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని విషయాల గురించి విస్తృత అధికారాలు కల్గి, స్థానిక పరిపాలనా రంగంలో స్వతంత్ర కేంద్రాలుగా పని చేయగలిగేటట్టుగా పంచాయతీలను వృద్ధిపరచటానికి ఉద్దేశించబడిన ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీల బిల్లును ఆర్థిక, ప్లానింగ్ శాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో ప్రతిపాదించారు.

ఇటీవల పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల చట్టాన్ని అనుసరించి రాష్ట్రంలో ప్రవేశ పెట్టబడిన మూడు రకాల పరిపాలనా వ్యవస్థలలో గ్రామ పంచాయతీ కీలకమైన సంస్థ అని ఆయన అన్నారు. ఏ సమాజంలో సోదర మానవ భావం, సామాజిక వ్యవస్థ కెక్కువెదర కుండా ఉంటూ యో అదే వాస్తవమైన ప్రజా ప్రాతినిధ్య సంస్థకు సహజమైన సాంఘిక కేంద్రం. ఈనాడు అలాటి సాంఘిక వ్యవస్థ మన గ్రామాలే. అందుకే ప్రభుత్వం ప్రాతిపదిక సంస్థను - పంచాయతీని గ్రామాలలో నెలకొల్పినది అని ఆయన అన్నారు. పంచాయతీ ప్రజలకు దగ్గరగా ఉండి వారి కళ్ళ ముందు పని చేస్తూ ఉంటుంది గనుక అది వారి శ్రేయస్సును నిర్లక్ష్యం చేయజాలదు అని కూడా ఆయన అన్నారు

ఈ బిల్లు ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో అమలులో ఉన్న మద్రాసు పంచాయతీల చట్టాన్ని, తెలంగాణా ప్రాంతంలో అమలులో ఉన్న హైద్రాబాద్ గ్రామ పంచాయతీల చట్టాన్ని ఏకీకరించటంతో పాటు, పంచాయతీలకు ప్రభుత్వం సిద్ధపరచిన నిబంధనలకు లోబడి, స్థానిక పనుల నిమిత్తం కొన్ని కొత్త పన్నులు విధించే అధికారాలను కూడా ఇస్తున్నది. అంతే కాక హైద్రాబాద్ చట్టంలో ఉన్న రాజీ పరిష్కారానికి కృషిచేసేబోర్డులు, న్యాయ పంచాయతీలు మొదలగు వాటిని తగు మార్పులతో ఆంధ్ర ప్రాంతానికి విస్తరిస్తున్నది కూడా. ప్రతి గ్రామానికి ఒక రాజీ పరిష్కార బోర్డు ఏర్పాటు చేయబడుతుంది. 3 నుంచి 7 గ్రామాలకు ఒకటి చొప్పున న్యాయ పంచాయతీలు ఏర్పాటుచేయబడతాయి. ఇవి సివిల్, క్రిమినల్ కేసులను కూడా పరిశీలించి పరిష్కరిస్తాయి.

పంచాయతీ సభ్యుల పదవీకాలాన్ని ఈ బిల్లు మూడేళ్ళనుంచి, ఐదేళ్లకు పెంచుతున్నది.

బిల్లుపై ప్రసంగిస్తూ శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రాచీనకాలంలో పంచాయతీలు జాతీయ జీవితంలో అంతర్భాగంగా ఉండే వన్నారు. స్థానిక ప్రయోజనాల నిమిత్తం కొత్త పన్నులు విధించే అధికారం కలిగి, చాలా వరకు స్వతంత్రాధికారాలు కలిగి చిన్న రిపబ్లిక్కులుగా పని చేస్తూ ఉండేవని, సాంఘిక జీవనానికి, సంస్కృతికి నిలయాలుగా ఉండేవని అన్నారు బ్రిటిష్ పరిపాలనా, ఆధునిక నాగరికత వచ్చి ఈ సంస్థలపై దెబ్బ తీశాయన్నారు.

బిల్లుపై చర్చ ప్రారంభిస్తూ శ్రీ ఆకుల యెల్లమందా రెడ్డి (కమ్యూనిస్టు) ఈ బిల్లు పంచాయతీలను రిపబ్లిక్కులుగా మార్చగల్గుతుందా అని అనుమానాన్ని వ్యక్త పరచారు, సభ్యుల ఎన్నికకు రహస్య ఓటింగ్ పద్ధతిని పెట్టాలన్నారు.

ఇతర సభ్యులు కూడా రహస్య ఓటింగ్ పద్ధతి ఉండాలని అభిప్రాయ పడ్డారు. చర్చ పూర్తి కాలేదు.

రాజ్యాంగ సవరణ ధృవీకరణ

రాష్ట్ర ఎగువసభ తీర్మానం

హైద్రాబాద్, డిసెంబర్ 14

పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన రాజ్యాంగ (ఎనిమిదవ సవరణ) బిల్లును ధృవీకరించటానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని రాష్ట్ర ఎగువసభ క్లుప్తచర్చ అనంతరం నేడు ఆమోదించినది.

ఈ తీర్మానాన్ని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ ఎం. వి. శాస్త్రి ఒక్కరే వ్యతిరేకించారు. ఈ బిల్లు కేవలం ఓట్లు సంపాదించటానికి ఎత్తు అనిఆయన ఆరోపించారు. (పార్లమెంటులోను, రాష్ట్ర శాసన సభలలోను హరిజనులకు సీట్ల ప్రత్యేకింపును మరో 10 సంవత్సరాలు పొడిగిస్తూ రాజ్యాంగం 334వ ఆర్టికల్‌ను సవరించటానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది.)

చర్చకు క్లుప్తంగా సమాధానమిస్తూ ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి శ్రీ శాస్త్రి ఆరోపణ "చౌకబారు వాదం" అని అన్నారు. దానితో సభ్యుడు, మంత్రి ఒకరు నొకరు మాట అనుకొన్నారు. తర్వాత ప్రతిపక్ష నాయకుని సూచనపై ఆ మాటలను సభ రికార్డులలో నుంచి తొలగించాలని అధ్యక్షుడు ఆదేశించారు.

తీర్మానాన్ని కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ మక్దూం, శ్రీ ఎ. రామారావు (జనసంఘం), శ్రీ కాళోజి నారాయణరావు (స్వతంత్రుడు) బలపరచారు.

ఫిబ్రవరి 1వ తేదీన కేరళ ఎన్నికలు

ఒకే రోజున పూర్తి చెయ్యడానికి ఏర్పాట్లు

ట్రివేంద్రం, డిసెంబర్ 14

కేరళలో ఎన్నికలు ఫిబ్రవరి ఒకటవ తేదీన జరగగలవని నేడిక్కడ అధికారికంగా ప్రకటించారు.

కేరళలోని 114 నియోజక వర్గాలలోనూ ఒకే రోజున ఎన్నికలను పూర్తి చెయ్యాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది.



అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ గత గురువారంనాడు పార్లమెంటు సెంట్రల్ హాలులో ఉభయ సభల సభ్యుల సమావేశంలో ప్రసంగం చేసినప్పటి దృశ్యం. ఐసెన్‌హోవర్‌తోపాటు ప్రధాని నెహ్రూ, రాజ్యసభ అధ్యక్షులు, ఉప రాష్ట్రపతి అయిన డాక్టర్ రాధాకృష్ణ, లోక్‌సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్‌లను కూడా చిత్రంలో చూడవచ్చు.

పర్షియాకు అమెరికా అధ్యక్షుని ప్రయాణం

విమానాశ్రయంలో రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల వీడ్కోలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ తన 5 రోజుల పర్యటనను ముగించుకొని నేటి ఉదయం 6-34 గంటలకు తన ప్రత్యేక విమానంలో పర్షియాకు బయలుదేరి వెళ్ళారు. విమానాశ్రయంలో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ ప్రభృతులు ఆయనకు వీడ్కోలు ఇచ్చారు.

రాయబారులు శ్రీ చాగ్లా, బంకర్, విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. ఆర్. పిళ్ళై, విదేశాంగ శాఖ ఉప మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్, భారత ప్రభుత్వ ఉన్నతోద్యోగులు విమానాశ్రయానికి వచ్చారు.

అమెరికా రాయబారి కార్యాలయోద్యోగులు సుమారు 100 మంది ఒక గంట ముందుగా విమానాశ్రయానికి వచ్చారు.

అమెరికా అధ్యక్షునితో వచ్చిన విదేశీయులు మరో ప్రత్యేక విమానంలో 1 గంట ముందుగా టెహ్రాన్ వెళ్ళిపోయారు.

విమానాన్ని ఎక్కబోయే ముందు ప్రధాని నెహ్రూతో ఐసెన్‌హోవర్ కరచాలనం చేస్తూ తాను చేసిన ఈ విదేశ పర్యటనలన్నిటిలోనూ భారత దేశ పర్యటన ఎక్కువ ఆనందాన్ని అనుభవాన్ని కలిగించిందని, ఇంత తక్కువ వ్యవధిలో అనేక విషయాలను నేర్చుకొనడం తన జీవితంలో మరెప్పుడూ జరగ లేదని అన్నారు.

రాష్ట్రపతి భవనాన్నుంచి బయలుదేరేముందు రాష్ట్రపతి ఆంతరంగిక సిబ్బంది నుంచి అమెరికా అధ్యక్షుడు శలవు తీసుకున్నారు. ఆ తరువాత టాపుగల కాడిలాక్ కారులో ఆయన పాలం విమానాశ్రయానికి వెళ్ళారు ఆ కారు డ్రైవర్‌తో ఐసెన్‌హోవర్ కరచాలనం చేశారు. విమానం ఎక్కబోయే ముందు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని ప్రభృతులకు శుభాకాంక్షలను తెలిపారు. విమానం గుమ్మంలో నుంచుని అక్కడకు చేరిన వేలాది ప్రజలకు చెయ్యి ఊపుతూ వీడ్కోలు చెప్పారు.

టెహ్రాన్ చేరిక

టెహ్రాన్, డిసెంబర్ 14

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేటి ఉదయం ఢిల్లీ నుంచి ఇక్కడకు చేరారు. టెహ్రాన్‌లో ఆయన సుమారు 6 గంటలు ఉంటారు. పర్షియా షాతో ఈయన రెండు గంటలు చర్చ జరపగలరని, ప్రాంతీయ రక్షణ విషయంలో పర్షియా ఆందోళన విషయం ఈ చర్చలలో ప్రస్తావించ వచ్చనిఇరుపక్షాల పరిశీలకులు భావిస్తున్నారు. ఈ చర్చల తరువాత పర్షియా పార్లమెంటులో అమెరికా అధ్యక్షుడు ప్రసంగించే సభా విందులో పాల్గొన్నారు. సాయంత్రం ఆయన ఏథెన్సుకు బయలుదేరి వెడతారు.

కృతజ్ఞతా సందేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెల్పుతూ తమ విమానంలో నుంచి ఒక సందేశాన్ని పంపారు

ఇండియా-పాకిస్తాన్ ఆర్థిక చర్చలు

తిరిగి ప్రారంభం కాగలవని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

ఇండియా, పాకిస్తాన్ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన చర్చలు ఈ నెలాఖరున తిరిగి ప్రారంభం కాగలవని నేడు విడుదలైన ఒక ప్రభుత్వ ప్రకటన వల్ల తెలుస్తున్నది. నెలాఖరు సమావేశంలో తమ చర్చలను పూర్తి చేసి ఫలితాలను ప్రభుత్వాలకు తెలియచేయడం జరుగుతుందని కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

ఈ చర్చలలో విభజింపబడిన రాష్ట్రాల ఆస్తి, అప్పుల అంచనాలు పూర్తి చెయ్య బడ్డాయనీ, కేంద్ర విషయంలో కొంత పరిశీలన జరిగినా పూర్తి పరిశీలన జరగ లేదనీ, అందువల్ల ఉభయ దేశాల ప్రతినిధులు ఈ నెలాఖరున సమావేశం కాగలరనీ ఈ ప్రకటన వివరించింది.

దేశంలో 6 చోట్ల నూనె అన్వేషణ కృషి

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

దేశంలో చమురు లభించే అవకాశాలను గురించి బడ్జెట్ సమావేశం లోపుగానే ఒక అభిప్రాయానికి రావాలన్న ఉద్దేశంతో వివిధ ప్రాంతాలలో చమురు గనుల అన్వేషణకు 6 చోట్ల డ్రిల్లింగ్ కార్యక్రమం తీవ్రంగా జరుగుతున్నదని లోక్‌సభలో శ్రీ మాలవీయ నేడు వెల్లడించారు.

ఈవిషయంలో శ్రీసుపాకర్ ప్రభృతులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ కాంబే-బరోడా ప్రాంతంలో వ్యాపార స్థాయిలో చమురు లభ్యమయే విషయాన్ని గురించి అప్పుడే చెప్పడం కష్టమని అన్నారు.

గుజరాత్‌లో 2 చోట్ల చమురు ఉన్నట్లు కనుగొన బడిందని శ్రీ ఇందులాల్ యాగ్నిక్ అడిగిన మరొక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

తెలంగాణా ప్రాంత సభ్యునికి ముఖ్యమంత్రిత్వం

శ్రీ సంజీవరెడ్డికి విజ్ఞప్తి

(అసోసియేటెడ్ న్యూస్ సర్వీస్)

హైద్రాబాద్, డిసెంబర్ 14

రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా మంత్రివర్గంలో తెలంగాణా ప్రాంతానికి చెందిన సీనియర్ సభ్యుని నియమించాలని కోరుతూ ఏ పార్టీకి చెందని పదుగురు "ప్రముఖులు" కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డికి ఒక లేఖ వ్రాశారు.

ఈ లేఖపై సంతకం చేసిన వారి పేర్లు ఇవి: విద్మభూషణ గులాం యజ్ఞాని, పూర్వ హైదరాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నవాబ్ సయీద్, మాజీ న్యాయమూర్తి నవాబ్ నాజిర్ యార్ జంగ్, పూర్వ హైద్రాబాద్ రాష్ట్రంలో హోం మంత్రి శ్రీ దిగంబర్ రావు బిందు, అంజుమన్ తరక్కీ ఉర్దూ కార్యదర్శి శ్రీ హాఫీజ్ రహమాన్, "సియాసత్" ఉర్దూ దినపత్రిక సంపాదకుడు శ్రీ అబిద్ అలీఖాన్, డాక్టర్ కె. ఎస్. వాఫీ.

తమ పదవీ కాలంలో ముఖ్యమంత్రి ఆంధ్ర, తెలంగాణా ప్రజల మధ్య మానసిక ఐక్యత సాధించటానికి ఎంతో కృషి చేశారని, అయితే ఈ విషయంలో ఇంకా చేయవలసింది ఉన్నదని, ఇలాటి సమయంలో తమ పలుకుబడిని ఉపయోగించి మంత్రి వర్గంలో తెలంగాణా ప్రాంతానికి చెందిన సీనియర్ సభ్యుడిని కొత్త ముఖ్యమంత్రిగా నియమించాలని వారు శ్రీసంజీవ రెడ్డిని కోరారు.

"చర్చలలో కాశ్మీర్ ప్రసక్తి రాలేదు"

ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌తో తాను కాశ్మీర్ సమస్యపై చర్చ జరుపలేదని ప్రధాని నెహ్రూ నేడు స్పష్టీకరించారు.

అధ్యక్షునికి వీడ్కోలిచ్చిన తరువాత విమానాశ్రయంలో ప్రధాని విలేఖరులతో ప్రసంగించారు. గత రాత్రి అమెరికా అధ్యక్షునిపత్రికా కార్యదర్శి చేసిన ప్రకటన ప్రకారం ఈ చర్చలలో కాశ్మీర్ సమస్యను ప్రధాని ప్రస్తావించారన్న అభిప్రాయం కల్గిందని ఒక విలేఖరి అనగా ప్రధాని ఆ ప్రసక్తి రాలేదని అన్నారు.

తాను అధ్యక్షునితో చర్చలు జరిపినప్పుడు ఎన్నడూ మూడవ వ్యక్తి లేరనీ, విందులలో జరిపిన చర్చల సమయంలో కూడా తామిద్దరమే ఉన్నామని ప్రధాని స్పష్టీకరించారు, చర్చలు స్థూలంగా జరిగాయని ఒకరితో ఒకరు ఏ విషయంలోనూ ఒప్పందానికి వచ్చే ప్రయత్నం ఎంతమాత్రం జరగలేదని ప్రధాని అన్నారు. టర్కీ, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మొదలైన దేశాలలో తానుజరిపిన చర్చలలో ఆదేశనాయకులు శాంతియుతంగా సమస్యల పరిష్కారానికి ప్రయత్నించగలమని చెప్పినట్లు అమెరికా అధ్యక్షుడు ప్రధానికి వివరించారని సమిష్టి ప్రకటనలోని ఒక పేరాలో ఉందనీ, ఈ విషయం కాశ్మీర్‌కు కూడా వర్తిస్తుందా అని ఒక విలేఖరి ప్రశ్నించాడు.

ఈ అన్వయం తప్పని ప్రధాని ఖండించారు. తమ సంభాషణల సమయంలో ఎప్పుడూ మూడవ వ్యక్తి ఉండడం జరగ లేదనీ, అందువల్ల చర్చాంశాల విషయంలో ఎవరు ప్రకటించినా అది వాస్తవంగా ఉండదనీ ఆయన అన్నారు. ఈ సుహృద్భావ సంభాషణలలో ఆర్థిక సహాయం విషయాన్ని ప్రస్తావించడం అనుచితమనీ, అటువంటి అనుచిత చర్యకు తాను పూనుకొనజాలననీ ప్రధాని అన్నారు.

బేగంబజార్ ప్రేలుడు ప్రమాదం

లోక్‌సభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

హైద్రాబాద్ నగరంలో నిన్న ఒక ప్రేలుడు ప్రమాదం సంభవించినదనీ, ఫలితంగా ఐదుగురు మరణించారనీ ప్రభుత్వం నేడు లోక్‌సభకు తెలియజేసినది.

ఒక సభ్యుడు వాయిదా తీర్మానం ప్రతిపాదించ దలచగా ప్రభుత్వం ఒక ప్రకటన ద్వారా ఈసమాచారం తెలియజేసినది. మద్రాసులోని ప్రేలుడు ప్రమాదాల ఇనస్పెక్టర్ నేడు విమానంలో హైద్రాబాద్ చేరుకుంటున్నాడని, నాగపూర్‌లోని ప్రేలుడు ప్రమాదాల చీఫ్ ఇనస్పెక్టర్ రైలులో రేపు హైద్రాబాద్ చేరతారని ప్రకటన తెలియ పరచినది. ఈ విషయంపై లాంఛనప్రాయంగా విచారణ జరపాలా అనేది చీఫ్ ఇనస్పెక్టర్ వచ్చిన తర్వాత నిర్ణయించబడుతుంది. ప్రభుత్వ ప్రకటన అనంతరం సభ్యుడు వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించలేదు.

సైనికుల రైలు పడగొట్టడానికి కుట్ర

లోక్ సభలో వాయిదా తీర్మానాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

తేజ్‌పూర్ ప్రాంతంలో సైనికులు ప్రయాణం చేస్తున్న ఒక రైలును పడగొట్ట దానికి జరిగిన ప్రయత్నానికి, నేఫా ప్రాంతంలో మన భూభాగాన్ని విదేశీ విమానాలు అతిక్రమించిన విషయాన్ని గురించి లోక్ సభలో సభ్యులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాలను స్పీకర్ నేడు నిరాకరించారు. ఈ విషయాలను ఇతర పద్ధతులలో ప్రతిపాదించ వచ్చని ఆయన అన్నారు.

కేరళ రాష్ట్రానికి శాసనాలు చేసే అధికారం

రాజ్య సభలో బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

కేరళ రాష్ట్రానికి శాసనాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతికి కల్పిస్తున్న ఒక బిల్లును రాజ్య సభ నేడు ఆమోదించినది. బిల్లుపై తీవ్ర చర్చ జరిగి కమ్యూనిస్టు సభ్యులు సభ నుంచి నిష్క్రమించారు.

గొప్ప తగ్గింపు ధరల అమ్మకం

15-12-59 నుండి 31-12-59 వరకు మాత్రమే

నూటికి 6 1/4 మొదలు 37 1/2 వరకు

మంచి పట్టు చీరలు మరియు అర్ట్ సిల్క్ చీరలపై తగ్గింపు ఇవ్వబడును.

కంచి, బెంగుళూరు, బెనారసు, ధర్మవరం, మైసూరు, క్రేప్‌కటాన్, షిఫాన్ చీరలు మరియు కాశ్మీర్ ప్రింట్, సిల్క్ చీరలు, డ్రెస్ పట్టాల పై రాపై

న్యాయమైన తగ్గింపు

త్వరపడి సదవకాశమును వినియోగించుకోండి

బెజుగం వెంకయ్య

[B. VENKAIAH]

కింగ్స్‌వే, సికింద్రాబాద్, ఫోన్: 6640

[Laxmi & Co]

తంతి తపాలా బోర్డు

మంత్రి సుబ్బారాయన్ ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

కొత్తగా ఏర్పడిన తంతి, తపాలా బోర్డును కేంద్ర రవాణా మంత్రి డాక్టర్ సుబ్బరాయన్ నేడు ప్రారంభించారు.

ఈ బోర్డు దాదాపు అన్ని విధాల రైల్వే బోర్డు పని చేస్తున్న విధంగానే పని చేస్తుంది. ఈబోర్డు నిర్మాణంతో తంతి తపాలా శాఖలో చిరకాలంగా వాంఛింప బడుతున్న 'స్వయంపాలన' విధానం ప్రారంభమౌతుందని బోర్డు ప్రథమ అధ్యక్షులు శ్రీ వి. శంకర్ అన్నారు.

ఈ తంతి తపాలా బోర్డుకు మంత్రి పాటిల్ ఉత్సాహజనకమైన చొరవ కారణమంటూ, బోర్డు నిర్మాణం ప్రధానం గాక, ప్రజలకు తంతి తపాలా శాఖ ఇతోధికంగా సేవ చేయడమే ప్రధాన ధ్యేయంగా ఈ బోర్డు పని చేయాలని శ్రీ సుబ్బరాయన్ అన్నారు.

ఘనాకు భారత విమానాల అమ్మకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

పిందు స్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ నిర్మించిన విమానాలు కొన్నింటిని ఘనా దేశానికి అమ్మినట్టు రక్షణ ఉపమంత్రి శ్రీ రఘురామయ్య నేడు లోక్‌సభలో వెల్లడించారు.

వికారినామ సంవత్సరం
మంగళవారము, డిసెంబర్ 15, 1959
మార్గశిర శుద్ధ పూర్ణిమ
పూర్ణిమ ఉ॥ 9-8
మృగశిర రా॥ 12-40
వర్జ్యం లేదు.

ఆంధ్రజనత
టెలిఫోన్ నెంబరు . 4950
మంగళవారం, డిసెంబర్ 15, 1959

చరిత్రాత్మక పర్యటన

అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ మన దేశంలో నాలుగు రోజుల చరిత్రాత్మకమైన పర్యటన పూర్తి చేసుకొని సోమవారంనాడు టెహరాన్ బయలుదేరి వెళ్ళారు.

న్యూఢిల్లీలో శ్రీ ఐసెన్ హోవర్‌కు ఏ దేశంలోను, ఏ విదేశ నాయకునికి లభించనంతటి అపూర్వ స్వాగతం లభించింది. ఆయన రాక వల్ల ఈ ఉభయ దేశాల మధ్య మైత్రి మరింత గాఢమైంది.

శ్రీ ఐసెన్‌హోవర్ పర్యటన ఫలితంగా ఇండియా చరిత్రలోనే కాక ప్రపంచ చరిత్రలో కూడా కొన్ని నూతన పరిణామాలు రావటం సంభవం.

న్యూఢిల్లీలో ప్రధాని నెహ్రూతో తాము జరిపిన చర్చలలో ప్రపంచ సమస్యలన్నిటినీ శాంతియుత రాయబారాల ద్వారా పరిష్కరించుకోవచ్చునని తాము ఇటీవల పర్యటించిన అన్ని దేశాల నాయకులు అభిప్రాయ పడ్డారని శ్రీ ఐసెన్‌హోవర్ తెలియ జేశారు. చర్చల అనంతరం విడుదలైన సంయుక్త ప్రకటనలో ఉభయ నాయకులు శాంతి విధానాన్ని మరోసారి సమర్థించారు. ఈ ప్రకటన వల్ల ప్రపంచ రాజ్యాలలో మన విదేశాంగ విధానం పట్ల అనుమానాలేమైనా ఉన్నట్టయితే అవి పూర్తిగా తొలగిపోయి, మన గౌరవ ప్రతిష్ఠలు మరింత పెరిగాయి.

అంతే కాక, ఇంత వరకు సంయుక్త రక్షణ ఒడంబడికలను బలపరుస్తూ వచ్చిన అమెరికా విధానంలో మార్పులు సంభవమని కూడా కొన్ని వర్గాల వారు భావిస్తున్నారు. అది అంత సులభం కానప్పటికీ, అసంభవం మాత్రం కాదు. అదే గనక జరిగి సట్టయితే ఐసెన్‌హోవర్ భారత పర్యటన ప్రపంచ చరిత్రలో ఒక నూత్న అధ్యాయాన్ని ప్రారంభించినది కాగలదు.

మన దేశానికి సంబంధించినంత వరకు ఐసెన్‌హోవర్ పర్యటన వల్ల ప్రపంచ దేశాలలో, ప్రత్యేకించి అమెరికాలో మన సమస్యలను, మన అవసరాలను, మన విధానాలను అర్థం చేసుకోటానికి ఇదివరలో పలె కాక ఇప్పుడు చాలా సానుభూతితో ప్రయత్నించటం జరుగుతున్నది. సుస్థిర ప్రపంచ శాంతికి, జాతీయాభివృద్ధికి, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా మన దేశం చేస్తున్న కృషి అందరి మన్ననలందుకొన్నది.

ఆసియా ఆఫ్రికా దేశాలలో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ప్రస్తుత తరుణంలో ఇండియాను ప్రోత్సహించడం, ఈ దేశానికి ఇతోధిక ఆర్థిక సహాయం అందజేయటం అవసరమని ఐసెన్ హోవర్, ఆయన ద్వారా పశ్చిమ రాజ్యాల నాయకులు, ప్రజలు గుర్తించ గలిగారు. ప్రపంచ సంక్షేమానికి, స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేయటానికి ఇండియాలో ఇతోధికంగా పెట్టుబడులు పెట్టాలని అవకాశం దొరికిన ప్రతిచోటా సిఫార్సు చేస్తానని ఐసెన్ హోవర్ ప్రకటించటం ఈ విషయాన్నే స్పష్టం చేస్తున్నది.

ప్రధాని నెహ్రూ స్పష్టీకరించినట్టు మిత్ర రాజ్యాలు షరతులు లేకుండా ఇచ్చే ఆర్థిక సహాయాన్ని స్వీకరించటానికి మనకు అభ్యంతరం ఏమీ ఉండదు. మన దేశ ప్రజల ఆర్థికాభ్యున్నతిని, శీఘ్రగతిని సాధించటానికి గాను మనకు విదేశ సహాయం అవసరమే. ఐసెన్‌హోవర్ ప్రకటనను బట్టి చూస్తే ఇందుకు అవసరమైన సహాయం ఇతోధికంగా లభించగలదని ఆశించవచ్చు.

ఏ విధంగా చూచినప్పటికీ ఐసెన్‌హోవర్ ఇండియా పర్యటన ఇండియా చరిత్రలోను, ప్రపంచ చరిత్రలోను ముఖ్యమైన సంఘటనగా నిలిచిపోతుందనటానికి సందేహం లేదు.

పొట్టి శ్రీరాములు

ఆంధ్ర రాష్ట్ర సముపార్జనకు

అమర జీవి పొట్టి శ్రీరాములు ఆత్మ బలిదానం చేసి నేటితో ఏడు సంవత్సరాలు పూర్తవుతాయి.

ఈ ఆరు సంవత్సరాలలో, ఆంధ్రజాతి అనేక పరిణామాలంది, శ్రీరాములు కలలు గన్న 'అఖిలాంధ్ర'రాష్ట్రంగా రూపొందటమేగాక, సౌష్టవమైన పునాదులపై ఆర్థిక, రాజకీయ, సాంఘిక అభ్యుదయ సాధనలో ప్రగతిమార్గాన పురోగమించి, ప్రధానినెహ్రూ ప్రశంసలకు సైతం పాత్రమైనది.

నిరాడంబరమైన, నిష్కామ ప్రజా సేవకుడుగా, గాంధీజీ అనుంగు అనుచరుడుగా, ప్రజా జీవనాన్ని ప్రారంభించిన పొట్టి శ్రీరాములు, అకుంఠిత, నిశ్చల గాంధేయ దీక్షాపరుడుగా పేరు ప్రఖ్యాతులు పొందటమే గాక, గాంధీజీ ప్రశంసలకు సైతం పాత్రుడయ్యాడు.

ఆత్మ బలిదానం ద్వారా, భారత దేశంలో ప్రప్రథమ భాషా రాష్ట్ర నిర్మాణాన్ని సాధించి పెట్టిన పొట్టి శ్రీరాములు పేరు భారత చరిత్రలో భాషా రాష్ట్ర నిర్మాణ వైతాళికుడుగా, చిరస్థాయిగా నిలబడుతుంది.

— —

ఐసెన్‌హోవర్‌తో నెహ్రూ చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నిన్న రాత్రి విందు సందర్భంగా ప్రధాని నెహ్రూతో చర్చలు జరిపారు.

ఉభయ నాయకులు ఐసెన్‌హోవర్ ఇక్కడున్న నాలుగు రోజులలో ఏడు గంటల సేపు చర్చలు జరిపినట్టు తెలియజేసారు.

— —

పారిస్ నగరానికి హెర్టర్ రాక

పారిస్, డిసెంబర్ 13

నాటో, పశ్చిమ అగ్రరాజ్య సమావేశాలలో పాల్గొనటానికి గాను అమెరికా విదేశాంగ కార్యదర్శి శ్రీ క్రిస్టియన్ హెర్టర్ నేడు విమానంలో ఇక్కడకు వచ్చారు.

శ్రీ హెర్టర్ వెంట వచ్చిన ప్రతినిధి వర్గంలో రక్షణ కార్యదర్శి శ్రీ థామస్ గేట్స్, ఆర్థిక కార్యదర్శి శ్రీ ఆండర్సన్ కూడా ఉన్నారు.

పశ్చిమ మిత్ర రాజ్యాలు వాస్తవికంగా అంతర్జాతీయ పరిస్థితిని పరిశీలిస్తాయని ఒక ప్రకటనలో శ్రీ హెర్టర్ పేర్కొన్నారు.

రాష్ట్ర సాధనకు ఆత్మ బలిదానం చేసిన అమరజీవి

(అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఏడవ వర్ధంతి సందర్భంగా ఆయనతో సన్నిహిత సంబంధం కలిగి ఉన్న శ్రీ వి. యల్. సుందరరావు రచించిన వ్యాసాన్ని ఈ దిగువ ప్రచురిస్తున్నాం.—సం)

శ్రీ పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు నిరశన వ్రతం జరిపి పూర్ణాహుతి జేసి సప్త వర్షాలు నిండాయి. ఈయన సంస్మరణ నిమిత్తం డిసెంబర్ 13 నుండి 15 వరకు హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని పెద్దలు నిర్మాణ కార్యక్రమాలు, సభలు ఏర్పాటు చేయటం ఎంతో ముదావహంగా ఉంది. సర్వోదయ పెద్దలు, ఆయనకు గురుతుల్యులైన శ్రీ ప్రభావ

శ్రీ పొట్టి శ్రీరాములు

కర్ జీ, సాధు సుబ్రహ్మణ్యం అధ్వర్యాన ఈ కార్యక్రమాలు నిర్వహింపబడటం మరీ హర్షించదగిన విషయం శ్రీరాములుగారి జ్ఞాపకార్థం శ్రీ మోటూరు సత్యనారాయణ దంపతులు హైదరాబాద్ నగరంలో ఉచిత హోమియో చికిత్సాలయం నడుపుతూ ఈ కార్యక్రమాల భారం కూడా పైన వేసుకోవటం ప్రశంసనీయంగా ఉంది.

ఆంధ్రుల సంస్కృతిలో, చరిత్రలో శ్రీ పొట్టి శ్రీరాములు నామస్థిరస్థాయిగా ఒక గౌరవ స్థానంలో ఉంటుంది. సర్వసాధారణ కార్యకర్తగా ఉండి ఒక్కసారి వలయాన్నంతటిని ఆవరించి తమకాంతులు వెదజిమ్మిన ఇటువంటి జీవితాలు ఏ చరిత్రలోనైనా కొన్ని మాత్రమే ఉంటాయి ఒక జాతియొక్క లేక దేశంయొక్క ప్రత్యేకతలు, ప్రతిభావిశేషాలకు ఇటువంటి వారి జీవితాలే మచ్చుతునకలు.

ఆంగ్లేయుల గుడారాల్లో వంటలవాడుగా ఉండి, ఉపాధ్యాయ వృత్తిగ్ జేపట్టి చివరకు 1857లోని ప్రథమ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన శ్రీ తాంతియాతోపేతో శ్రేణికి సంబంధించినవాడే!

ముక్కు పచ్చలారని ఇరువది ఆరు సంవత్సరాల నూనూగు మీసాల వయస్సులో తన చిక్కటి నెత్తురుతో జానిస సంకెళ్ళను పటాపంచలుచేసిన శ్రీ భగత్ సింగ్ ఈ కోవలోనివాడే!

స్వాతంత్ర్యం సిద్ధించాక అధికార ప్రమత్తతతో మూసుకుపోయిన మన నాయకుల కళ్ళను తెరిపించిన నిజమైన గాంధేయ సత్యాగ్రహి మన పొట్టి శ్రీరాములు!

వీరత్యాగాలలోని విశిష్టత ఏమిటో ఈ రోజున జ్ఞప్తిచేసుకోవటం మన ధర్మం, జాతిలోనిఉత్సాహం, విప్లవతత్వం ఒకప్పుడు పరిస్థితుల ప్రాబల్యానికి లొంగి అణగారిపోయినప్పుడు ఇటువంటి మహనీయులు త్యాగశీలాన్ని ప్రేరేపించి జాతిలోని మంచి గుణాన్ని విజృంభింపచేయగల్గుతారు, వీరి జీవిత విశేషాలకు సంబంధించిన చారిత్రక వస్తు రూపాన్ని యథావిధిగా ముందు రానున్న తరాలవారికి అందించటమే ఈ నాటి వారి ధర్మం. ప్రభుత్వాధినేతలు ఈ విషయాన్ని విస్మరించారు గనుక సామాన్య పౌరులైనా ఇందుకు కృషి చేయాలి, శ్రీ పొట్టి శ్రీరాములు సంతాన ప్రాప్తి లేకనే పిన్న వయస్సులో అర్ధాంగిని గోల్పోయాడు. 1920 సత్యాగ్రహ ఉద్యమం సందర్భమున బాపూజీ పిలుపు అందుకొని బొంబాయి కార్పొరేషన్‌లో తన శానిటరీ ఇంజినీర్ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి జైలుకు వెళ్ళాడు. సత్యాగ్రహిగా జాతీయ రంగంలో ప్రవేశించిన నాటి నుండి ఆయనకు బాపూజీయే సర్వస్వం. బాపూజీకి ఏకలవ్యుని లాంటి శిష్యుడు శ్రీరాములు. మద్రాసులోని తన ఇల్లును త్యజించాడు, నెల్లూరులోని తన ఆస్తిని వీదల వశం చేసాడు. భారతదేశంలోని దరిద్ర నారాయణులలో తానొకడని భావించాడు. ఇంటికొక గుప్పెడు గింజలతో ముష్టి భోజనం ప్రారంభించాడు బంధువులకు, స్నేహితులకు తీరని బాధ కలిగింది. తన ఆచారాలు, నిర్ణయాలు సువిశాలమైనవి, సుసంఘటితమైనవి, సాధారణ మిత్రులకు, బంధువులకు అతీతము, అగమ్యం కూడా. వార్ధా గాంధి ఆయన ముఖ్య కేంద్రం. బాపూజీ ఆయన ఏకైక నాయకులు. ఆయన చదువు, విజ్ఞానం, వ్యక్తిత్వం గాంధీగారికి అర్పణ చేశారు. నివురుగప్పిన నిప్పువోలె అంతర్గతంగా సర్వశక్తులూ ఉండి గాంధీజీ అడుగు జాడల్లో సాధారణ సిపాయివలె నడచుటకు తీర్మానించుకొన్న ఆచార్య భన్సాలి వర్గానికి చెందినవాడు శ్రీ పొట్టి శ్రీరాములు.

స్వాతంత్ర్యం సిద్ధించిన వెంటనే జాతి పిత సాదర్యం కూలద్రోసుకొన్న దుర్దృష్టజాతి మనది దానితో వార్ధా ఆశ్రమ కార్యకర్తల స్థితి తల్లిలేని పిల్లలోపోయిన లేదూడల స్థితైంది. సంఘ సేవ దేశ సేవే వారి జీవిత లక్ష్యం దరిద్ర నారాయణ సేవే దైవసేవ అన్నగాంధీజీ పలుకులే వీరి ఆశయం

స్వాతంత్ర్య సముపార్జన కాలంలో మనం యేర్పాటు చేసుకొన్నకట్టుబాట్లు మనసంకల్పాలు, మననాయకులుఅమలు జరపటం లేదు. ప్రభుత్వ విధానాలు క్రమంగాప్రజలకు దూరమౌతున్నాయి యీ పరిస్థితులలో మనంయేమిచెయ్యాలని బాధ పడ్డారు శ్రీ పొట్టి శ్రీరాములు. హరిజనోద్ధరణ బాపూజీకి ప్రాణప్రదమైనది. జాతి అభ్యుదయానికి పునాదిరాయి ఈ విషయమై కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎందుకు శ్రద్ధవహించవు అని ప్రశ్నించ ప్రారంభించాడు. మీరు త్వరలో హరిజనోద్ధరణకు సంబంధించిన పథకాన్ని ప్రకటించకపోతే ఆమరణ నిరశన వ్రతం నా దీక్ష అని మద్రాసు స్వరాష్ట్ర ప్రధాన ముక్రిక తెలియజేశాడు. 1948 మే మాసంలో రోజూ మంత్రిగారు అందుకొనే వేలు, లక్షల ఉత్తరాల్లో ఈ పత్రం కూడా కలిసిపోయింది.

సెక్రటేరియట్ యెదుటనిరశనవ్రతం ప్రారంభించారు. కారులో ఎక్కించి ఊరికి దూరంగా వదలిపెట్టారు. తిరిగి వచ్చాడు. మళ్ళీ అంతే అయింది. తిరిగి

రచన:

వి. యల్. సుందరరావు

దీక్ష ప్రారంభించారు. ఈసారి జైల్లో వదిలారు. అయితే మళ్ళీ వదిలేశారు. అప్పుడు తన కేంద్ర స్థానమైన వార్ధాగంజి ఆశ్రమంలో శ్రీ పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష ప్రారంభమైంది. రోజులు గడచాయి. ఆయన సహచరులు, ఇతర పెద్దల ప్రభుత్వంతో రాయబారాలు జరిపారు బాపూజీ నైతిక బలంతో కట్టిన ఈ వార్ధా ఆశ్రమ కోటలోకి పోలీసు దళం ప్రవేశించుటకు సాహసం చేయలేకపోయింది. అప్పటికి స్వరాజ్యం సిద్ధించి సంవత్సరం కూడా నిండలేదు శ్రీ ఓమడూరి రామస్వామి రెడ్డియారుప్రధానామాత్యులుగాఉన్నారు సంవత్సరానికి ఒక రోజు హరిజనదినోత్సవంగా ప్రకటిస్తూ హరిజనాభివృద్ధి కార్యక్రమాల బడ్జెట్ క్రింద పాతిక ఒక కోటి రూపాయలు కేటాయిస్తూ మద్రాస్ ప్రభుత్వం ప్రకటించింది. ఇరవై ఎనిమిది రోజులు నిండిన తరువాత ఈ నిర్ణయం జరగటం, ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ శ్రీ పొట్టి శ్రీరాములు తమ నిరశన వ్రతాన్ని విరమించటం జరిగింది. ఈ విజయం, ఈ ప్రభుత్వ నిర్ణయం ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ప్రభుత్వానికి మార్గదర్శి కాగలిగింది.

హరిజన సమస్యను బలపరుస్తూ నెల్లూరులో అంతకు ముందు కూడా ఒకసారి శ్రీరాములు నిరాహార దీక్ష జూనటం, హిందూ సంఘం పత్రికలు ఈయనను దుయ్యబట్టటం జరిగింది. దేశభక్తి కొండా వెంకటప్పయ్యగారు రాయబారం చెయ్యటం, బాపూజీ పత్రికా విమర్శలు ఖండించి శ్రీరాముల నిరశన వ్రతం బలపరచటం జరిగింది.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సిద్ధికోసం స్వామి సీతారాం రెండు సంవత్సరాలుగా అవిరళ కృషి చేస్తున్నారు. ప్రభుత్వంతో, నాయకులతో రాయబారాలు విఫలమైనాయి. గుంటూర్‌లో ఆమరణ నిరశన వ్రతం ప్రారంభించారు సర్వశ్రీ సాధు సుబ్రహ్మణ్యం, తుమ్మల బసవయ్య దంపతులు, మద్దులేటి రామలింగారెడ్డి, నేతిచలపతి గార్లు కూడా మొదటి 21 రోజులు స్వామి సీతారాంతో పాటే నిరసన వ్రతం చేశారు. ప్రజల్లో విపరీతమైన సంచలనం గలిగింది. నెహ్రూతో పండితునితో మాను స్వయంగా సంప్రదింపులు జరుపుతున్నానని, శ్రీ రాములు నిరసన వ్రతం చాలించ వలసినదనిన్నీ విజ్ఞప్తి కోరారు. ఫలితం శూన్యమైనది కర్తవ్యం బోధపడక కొన్ని మాసాల వరకూ ఆంధ్రదేశ మంతటా ప్రచార కార్యక్రమం యేర్పాటు చేసి సభలు జరిపాడు. మరొక సత్యాగ్రహం కోసం అనుకూల వాతావరణం సృష్టించాడు యీయన వెంట శ్రీపొట్టి శ్రీరాములు గారు పర్యటించుతూనే ఉన్నారు. నెహ్రూజీ ఆంధ్ర రాష్ట్రం విడగొట్టటం గాని, వినోబాజీ సారథ్యం వల్ల అనుకూల పరిస్థితులు యేర్పడటంగాని కల్ల అని ఆయన నిర్ధారణ జేసుకొన్నాడు

మద్రాసు వచ్చాడు. రాజకీయ ప్రముఖులు, పక్షాధినేతలను కలసుకొన్నాడు. ఎవర్ని పలుకరించినా ఎక్కడికెళ్ళిన, నిస్పృహ, నిరుత్సాహం తప్ప ఆశావాదం కనుపించలేదు. నిరశన వ్రతం పూనుటకు యిది సమయం కాదన్నారు శ్రీ సాధుసుబ్రహ్మణ్యం గారు కూడా! నిజంగా, ఏ రాజకీయ పార్టీగాని, నాయకుడుగాని సత్వర ఆంధ్ర రాష్ట్ర సిద్ధిని పొందగలమనే నమ్మకం, విశ్వాసం గలిగిన వారు లేరు ఏ ప్రజా ఉద్యమానికిగాని ప్రజలు సిద్ధముక్తులుగా లేరు. శ్రీ పొట్టి శ్రీరాములుగారి లాంటి వారికి కలలుగా కనిపించాయి. ఆ పరిస్థితులలో తక్షణం ఆంధ్రరాష్ట్ర నిర్మాణం యేర్పాటు చెయ్యాలని, లేకుంటే తాను ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభిస్తానని ప్రభుత్వానికి ఒక నివేదికను అందించారు శ్రీ పొట్టి శ్రీరాములుగారు అప్పటి రాజాజీ ప్రభుత్వానికి గాని, నెహ్రూ ప్రభుత్వానికి గాని చీమకుట్టినట్టు లేదు. ఎన్నడూ రాజకీయ పొంగు లెరుగని మద్రాసు నగరం గాఢ నిద్రలోనే ఉంది తమ తమ జీవనోపాధికి పరుగులిడుతున్న ఆంధ్రులు, రాజకీయ నాయకులువైతే తన్యశూన్యంగాఉన్నారు ఆయన నిరసనవ్రతం అక్టోబరు 17వ తేదీ ప్రారంభించారు. నాయకుల సుభాషితాలు, మంత్రుల ఛాయా చిత్రాలు ప్రకటించుటకు అలవాటుపడిన పత్రికల్లో శ్రీ రాములుగారి నిరశన వ్రతం ప్రస్తావన ప్రారంభంలో కనిపించ లేదు.

మహర్షులును సాంబమూర్తిగారు యీ నిరాహార దీక్ష తనయింట్లోనే సాగించాలని కోరిన కారణంగా శ్రీరాములుగారి ఉపవాసం అచటనే ప్రారంభమైంది. పురాతనమైన చిన్న యిల్లు అందులో రెండు గదులు యీయనకు ఇచ్చారు సర్వ శ్రీ సాధు సుబ్రహ్మణ్యం, మద్దులేటి శ్రీరాములు గారి మేల్లుడు యస్ ఆర్ గుప్త గారలు ఆయన బిళారంలోని బలగం.

నలుబది నాలుగు రోజులు పూర్తి అయినవి. డాక్టర్లకు ఆందోళన గలిగింది. పత్రికల వారు మౌన వ్రతాన్ని విరమించారు. శ్రీరాములుగారి శరీరావస్థను తెలుపుతూ క్లిప్పించి ఉన్న ఆయన చిత్రాన్ని ప్రకటించారు పల్లెవాటు కప్పికూర్చొని ఉండేపటం అప్పటిదే. గాఢనిద్రలో ఉన్న ముక్కోటి ఆంధ్రుల కళ్ళు చమ్మగిల్లినవి ఆంధ్రుల ప్రత్యేక రాష్ట్రం కోసం యజ్ఞసాకువు వలె శ్రీ పొట్టి శ్రీరాములుగారు బలి అవుతున్నారు. "యింతకుమించిన జాప్యం యే జాతిచరిత్రలోనైన కలదా?" అన్నపౌరుషం, ఉత్సాహం, రౌద్రంతో, ఆంధ్రప్రజాక్షోభం ఒక్కుమ్మడిగా కదిలివచ్చింది. రోజురోజుకు పెరుగుతూ వచ్చిన సముద్రతరంగాల మాదిరిగా ప్రజావాహిని విజృంభించినది.

ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు వారం రోజులు వ్యవధి పెట్టి డిసెంబర్ 9వ తేదీన మద్రాసులో అఖిల పక్ష సమావేశం ఒకటి ఏర్పాటు చేసారు. శ్రీ ప్రకాశంగారి అధ్యక్షతన సర్వపక్ష కమిటీని ఒకటి నెల కొల్పారు.

కాని, మన పొట్టి శ్రీరాములుగారు సామాన్య మానవుని ఆలోచనకు అతీతమైన అచంచల దీక్షను నాగుచుక వెళ్ళుతున్నాడు. మా చర్చ సందర్భంలో ఆయన అన్న మాటలివి." ఆంధ్ర రాష్ట్రం వచ్చి తీరాలి అవసరమైతే మనబోటి కార్యకర్తల జీవితాలు రెండూ మూడు బలిగావాలి. ఆపలేని కానివ్వండి ప్రజా సేవకులంటే నాయకులు గుర్తించే అవకాశం అన్నా యేర్పడుతుంది."

శరీరంలోని మాంస కృతులు జీర్ణించాయి. నాడీ తంతులు ఒక్కొక్కటే తెగిపోతున్నాయి. అవయవయాలుతమ విధులుతప్పుతున్నాయి శరీరంలోనిమూరు మూలలకు రక్త ప్రసారం జరగటం లేదు. ప్రతి క్షణం ఒక్కొక్క అవయవ ప్రమాణం ప్రాణదానం చేస్తున్నాడు. ఎంతటి కవిగాని, రచయితగాని వర్ణించలేని యమయాతన పడుతున్నాడు. ఇది మృత్యువుతో పోరాటం.

ఆయన నిరాహార దీక్షను విరమించవలసిందిగా రోజూ కుప్పలు కుప్పలుగా తంతిరధులు, మహారథుల నుండి అనేక విజ్ఞప్తులు, తంతి వార్తలు వస్తున్నాయి ఏ క్షణంలో తన ప్రాణ రక్షణ చేసుకోవలసిన సందర్భమైన కారణాలు ఉన్నాయి కాని ఆయన అలా చేయవలచుకోలేదు.

మరొక ఐదు రోజులకు పూర్ణాహుతి జరుగుతుంది. శ్రీ ప్రకాశం పంతులుగారు వచ్చారు. నెహ్రూగారు భాషా రాష్ట్ర విభజన పట్ల చేసిన ప్రకటన విన్నావాలని ప్రశ్నించాడు. 'న్యాయానికి ఎక్కడా చోటు లేదా?' అని తిరిగి ప్రశ్నించాడు శ్రీరాములుగారు. ఎక్కడుంది న్యాయానికి చోటు. లేదు అని సమాధానంఇచ్చాడుఐతేనాదారినన్ను పోనివ్వండి, నాకు అత్యంతరము చప్పకండి అన్నాడు శ్రీరాములు దీక్ష విరమణ చేయించాలని, తనపై గౌ॥ మక్కొర్డి, నెహ్రూజీ పై భారం వేసి వదలమని చెప్పాలని వచ్చాడు ప్రకాశం గారు. గంభీరమైన అంతర్వాణి ప్రేరేపితమైన ఆయన మాటల్లోకి శక్తిని గ్రహించి ఆంధ్ర కేసరి మారు మాటాడక మౌనవ్రతం పూని వెళ్ళిపోయారు.

భీమవరం ప్రభృతి అశ్రమాలు శ్రీ కృష్ణరాజుగారు వచ్చారు సాంబమూర్తిగారుమిగతాఅందరూ ఏవాతహా పడుతున్నారు పట్లా శ్రీపొట్టి శ్రీరాములు ప్రాణరక్షణ జరగేదే! తనతపశక్తి బలంతో శ్యామైన ఆ ఎముకల గూడుతో ప్రాణం ఎచటనో మిణుగు మిణుకు మంటూ నిలచివుంది క్రష్ణం రాజుగారిని పిలవారు పీకు నాదీంద గౌవరం వుంటే నాదీక్షకు సహాయకారిగా యిచట ఉటానని ప్రమాణం చేయుమని చేయించాడు. పొంపాటు పైనా నా తపోభంగం చేయకండి అని మాట తీసుకొన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణంఖాయంచేస్తూ ఏదైనా ప్రకటన వుంటే నాకు వినిపించండి' అని మాత్రమే ఆయన చెప్పాడు.

యింతటి వజ్ర సంకల్పుడు, మనోశక్తిగలవాడు చావుతో పోరాటం జరిపిన ధీశాలి, గంభీర స్వరూపుడు మరొకడు లేడంటే అతిశయోక్తి లేదు.

దేశం అట్టుడుకినది. 58 రోజులు నిండాయి. దీక్ష పూర్తి అయింది డిసెంబర్ 15వ తేదీ రాత్రి 11-20 నిముషాలకు ఆయన కన్నుమూశాడు. అప్పుడే కొన్ని నిముషాలకు ప్రెస్ ట్రస్టు వార్తా సంఘం వారు ఒక కవరు తెచ్చియిచ్చారు. "రేపు పార్లమెంటులో నెహ్రూగారు ఆంధ్ర రాష్ట్రం యిస్తున్నానని ప్రకటన చేస్తున్నానని, మిమ్ములను దీక్ష మాస్పచమనీ నన్నుకోరారు." అని ఉపాధ్యాయులు డాక్టర్ రాధాకృష్ణగారు వార్త పంపారు. అయితే అప్పటికే సమయం మించిపోయినది

ఆయన కన్నుమూశాడనే వార్త ఆంధ్ర ప్రజానీకాన్ని ఉప్పెన పొంగులాగా ఉద్రిక్తులనుజేసింది. రైళ్ళు తంతి తిగలు, ప్రభుత్వ కీలకస్థానాలు స్తంభింపజేశారు.ఆంధ్ర దేశ మంతామహోద్యమం అలుము కొన్నది

అలంకరించిన వాహనముపై శ్రీరాములు గారి మృతకళేబరాన్ని మద్రాస్ నగరం వీధులలో ఊరేగించుతున్నారు వేలు, లక్షల మంది ఆంధ్రులు శ్రద్ధాంజలి సమర్పిస్తూ వెంట నడచారు మద్రాస్ చరిత్రలో కనీవినీ ఎరుగనంతటి ఆంధ్ర ప్రజావాహిని ప్రదర్శన జరిగింది. మరొక ప్రక్క ఆంధ్ర దేశంలో అక్కడక్కడ కాల్పులు, లాఠీచార్జీలు ఉద్రిక్తమయ ప్రజానీక అల్లరి సంఘటనలు వినవస్తున్నాయి. ఢిల్లీలో పండిట్ నెహ్రూగారు పార్లమెంట్‌లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం చేయుటకు నిశ్చయించామని ప్రకటన చేస్తున్నాడు. ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ ప్రతి గంటకు ఈ శుభవార్తలు ప్రకటించి ఆ ఉత్సవంలో పంచిపెట్టుతున్నారు. ఏ ఆశయ సిద్ధికోసం అయితే యింతటి తపోబలం చూపి పూర్ణాహుతి చేశాడో ఆ ఆంధ్ర రాష్ట్ర సిద్ధిని సాధించాడు.

1953 అక్టోబర్ నెల 2వ తేదీ బాపూజీ జన్మదినోత్సవ వేడుక రోజున ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం యేర్పాటు చేసుకొన్నాం. కర్నూల్ రాజధానిగా ఆంధ్ర కేసరి ప్రథమ ముఖ్యమంత్రిగా ఆంధ్రుల చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమైనది ప్రధాన మంత్రి నెహ్రూ ప్రారంభోత్సవం జరిపారు.

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం దేశ చరిత్రలోనే అతి ముఖ్య సంఘటన. భాషా రాష్ట్రాల స్థాపనకు ఆయన త్యాగమే మార్గదర్శకమైనది.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించటానికి 58 రోజులు నిరాహార దీక్ష జరిపి, ఆత్మ బలిదానం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు మృత దేహాన్ని ఊరేగింపులో తీసుకొని వెళ్ళినప్పటి దృశ్యం చిత్రంలో శ్రీ సాధు సుబ్రహ్మణ్యం, (ఎడమవైపు) శ్రీ ఎస్ ఆర్. గుప్త (శ్రీరాములు మేనల్లుడు) లను చూడ వచ్చును.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు :

పట్టణాల అభివృద్ధికి బృహత్ పథకాలు

అధికార భాషగా తెలుగు- రాజకీయ బాధితులకు ఉద్యోగాలు

హైదరాబాద్, డిసెంబర్ 14

పట్టణాల అభివృద్ధికి రూపొందించే బృహత్ పథకం భాగంగా, పట్ట నగరాల అభివృద్ధికి సర్వే జరుగుతున్నదనీ, ఇదంతా యింకా ఆరు నెలలు పడుతుందనీ సహకార మంత్రి నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ఇదే విధంగా విజయవాడ, గుంటూర్, విశాఖపట్నంల్లో గూడా సర్వే జరుగుతున్నదట. ఈ మూడు పట్టణాలకు సంబంధించిన మాస్టర్ ప్లాను లు దాదాపు పూర్తయినట్లేననీ, విడివిడిగా ఆయా పట్టణాల ప్లానుల పరిశీలన వచ్చే నెలలో జరుగుతుందనీ గూడా మంత్రిగారు చెప్పారు. నగరాలు, బస్తీల అభివృద్ధి విభాగం వారు వివిధ పట్టణాలను ప్రాంతాలుగా విభజించి, ఆయా పట్టణ ప్రాంతాల భూమిని వివిధంగా అభివృద్ధి చేయాలనే విషయమై సూచిస్తారట.

వివిధ నగరాలలో ఈనాటి స్థితి ఏమనగా ఆయా పట్టణాలకు జనసంఖ్య, కృష్ణా సమస్య, రాజధాని రద్దీ, వ్యాపార ప్రాంతాలు ముక్కిపోటలు ఏ స్థితిలో ఉన్నదీ అనే విషయాలపై విషయ సేకరణ సర్వే జరుగుతున్నట్లు గూడా వారు తెలిపారు

మంజీరా పథకం

మెదక్ జిల్లా సంగారెడ్డి దగ్గర మంజీరా ప్రాజెక్టు నిర్మించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించినట్లు బ్లిక్ వర్క్స్ మంత్రి జె.వి. నరసింగరావుగారు నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణవ్యయం 3.5 కోట్లు అవుతుందని అంచనా వేయబడినది. ఇంట నగరాలకు యీ మంజీరా నీటిని కూడా సప్లయి చేసి, రాజధానిలో మంచి నీటి సమస్యను ఎదుర్కోడానికి యీ ప్రాజెక్టు తోడ్పడుతుందట.

అమలులోవున్న చట్టాలు

ఆంధ్ర ప్రదేశ్‌లో అమలులోవున్న చట్టాలు, రెగ్యులేషన్లు, ఆర్డినెన్సుల జాబితాను, ఇంగ్లీషు, తెలుగుభాషలలో ప్రచురించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు న్యాయశాఖా మంత్రి తెల్పారు.

ఉత్తర ప్రదేశ్‌లో ప్రవేశపెట్టబడిన 'వృద్ధాప్యపు పింఛను' పథకం గురించి పత్రికలలో చూచామనీ, అలాంటి ప్రతిపాదన ఏదీఆంధ్ర ప్రభుత్వం ఆలోచనలో లేదని ఆర్థిక మంత్రి తెలిపారు.

జిల్లా అధికార మాన్యుయల్, సెక్రటేరియట్ మాన్యుయల్, సర్వీస్ నిబంధనలు లాంటివన్నింటిని తెలుగులో తర్జుమా చేయడమనేది ప్రభుత్వ భాషగా తెలుగు ప్రవేశపెట్టడంల

రు. 6/ కు వాచి



15 జ్యూయెల్స్ గల వాచీ 5 ఏండ్ల గ్యారంటీతో రు. 6-కే మా చెయిన్ సిస్టమ్ స్కీంక్రిందదొరుకును. పోస్టేజి అదనం. మా కామిసీ సెంటును ప్రచారం చేయడానికి ఈ స్కీము ప్రవేశ పెట్టబడినది. పూర్తి సంతృప్తికలుగును. లేనిచో సొమ్ము వాపసు.

నేడే వ్రాయండి:

London Commercial Co.
P. B. 2 (W-55) Amritsar

సుఖాంత చలన చిత్రము

గొంతు నొప్పి త్వరలో నివారింప బడునది...

ఆతని గొంతు నొప్పిగానుంది గుండెల్లో దడగానుందెనను ఆతనేమి చెయ్యాలి? గొంతు మరియు గుండె నిళ్లరైన పెప్స్ ఫీపాకోసం. ఆతను మందుల వ్యాపారి వద్దకు వెళ్లెను. ఆతను ఈ రుచిమైన పెప్స్ నిళ్లలను దయతండ్రి నారం నిండారు. నివారణ అద్భుతం.

ఆంతటి శమపకర ఆవిరులు త్రిశులను దంపి త్వరలో నొప్పిని పోగొట్టెను. గొంతు మరియు గుండె నిళ్లరైన పెప్స్ ఆతని గొంతు నొప్పిని అతివేగంగా నివారించినవి.

పెప్స్

గొంతు మరియు గుండె నిళ్లలు దగ్గుడు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబులకు.

సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,

ఫోల్ ఏజంట్లు: దాదా అండ్ కో, 86, సైనియప్ప నాయక్ వీధి, మద్రాస్-3

అవనిగడ్డ సమితి

అన్ని స్థాయీ సంఘాలకు కాంగ్రెస్‌వాదుల ఎన్నిక

అవనిగడ్డ, డిసెంబర్ 12

దివి తాలూకా అవనిగడ్డ సమితి స్థాయీ సంఘాలన్నింటికి కాంగ్రెస్ అభ్యర్థులు, కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులు ఎన్నికయ్యారు. ఈ సమితి అధ్యక్ష ఎన్నికలలో కాంగ్రెస్ ఆదేశాల నుల్లంఘించి అధికారి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటించి శ్రీ మండలి వెంకటస్వామి అధ్యక్షులయ్యారు. పిమ్మట జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు గూడా అయ్యారు కాని ఇటీవల జరిగిన స్థాయీ సంఘాల ఎన్నికలో అధ్యక్షుని విషయం విరాకయ పొందింది

రక్షణ పరిషత్తుకు ప్రవేశ పరీక్షలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 12

జాతీయ రక్షణ పరిషత్తులో 1961 జనవరిలో ప్రారంభమయ్యే తరగతులలో చేర్చుకునేందుకు అభ్యర్థులను నిర్ణయించడానికైన సైనిక, నౌకా, వైమానిక దళ సంయుక్త పరీక్షను యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ కొన్ని నిర్ణీత కేంద్రాలలో 1960 మే 30, 31 తేదీలలో జరుపుతుందని భారతప్రభుత్వ మంత్రిత్వశాఖ యీవారోక పత్రిక ప్రకటనలో తెలియజేసింది.

అందులో యింకా యిలా వివరాలున్నాయి:— అభ్యర్థులు అవివాహితులైన పురుషులై వుండాలి. మెట్రిక్ లేదనూ, లేదా దానితో సమమైన పరీక్షలో ఉత్తీర్ణులై యుండాలి వారు 1943 జూలై 2వ తేదీకి ముందు 1946 జనవరి 1వ తేదీ తరువాత జన్మించి వుండరాదు.

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలనూ, దరఖాస్తు ఫారాలనూ దగ్గరలో వున్న సైనిక దళం ఉపకేంద్రం ప్రధాన కార్యాలయంలోని రిక్రూటింగ్ ఆఫీసుకు గాని, జాతీయ సైనిక విద్యాలయం యూనిట్‌కు గానీ, వ్రాసి ఉచితంగా తెప్పించుకోవచ్చును. న్యూఢిల్లీలో ధౌల్ పూర్ భవనంలోని యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ కార్యదర్శికి మని ఆర్డరు ద్వారా ఒక రూపాయి పంపించి కూడా వాటిని తెప్పించుకోవచ్చును

పూర్తి చేసిన దరఖాస్తులు భారత దేశంలోని అభ్యర్థుల వద్ద నుంచి యూనియన్ కమిషన్ కార్యాలయానికి 1960 జనవరి 30 వ తేదీ లోగానూ, విదేశాలలోని అభ్యర్థుల వద్ద నుంచి 1960 ఫిబ్రవరి 13 వ తేదీలో గానూ చేరాలి.

వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన వారు ఇంటర్వ్యూకూ, కాయ కష్ట పరీక్షకూ హాజరు కావలసి వుంటుంది. వీటిలో కూడా నెగ్గిన వారిని 1961 జనవరిలో జాతీయ రక్షణ పరిషత్తులో చేర్చుకుంటారు.

చీవట్లకు విద్యుద్దీపాలు

హైద్రాబాద్, డిసెంబర్ 13

హైద్రాబాద్ జిల్లా చీవట్ల గ్రామంలో విద్యుద్దీపాల వెలిగింపుకు గత శుక్రవారం మంత్రి రంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు జిల్లా పరిషత్తు అధ్యక్షులు అక్కిమనర్సయ్యగారధ్యక్షత వహించారు. సభలో సూపరింటెండింగ్ యింజినీర్ తిమ్మయ్య తెలంగాణాలో రెండవ ప్రణాళిక అఖరుకు (1961 మార్చి) యింకా 105 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా కానున్నట్లు తెల్లడించారు.

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఇటీవల బ్రిటన్‌లో పర్యటించినప్పుడు కామన్వెల్త్ వ్యవహారాల కార్యదర్శి లార్డ్ హోంతో సంభాషణలు జరిపి నప్పటి దృశ్యం.

ఇండియాలో అమెరికన్ వర్తకుల పెట్టుబడి

ఇంకా ఎక్కువ చెయ్యడానికి వీలుగా ఒడంబడికపై సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

ప్రయివేట్ అమెరికన్ వ్యాపారస్థులు ఇండియాలో ధనాన్ని ఎక్కువగా పెట్టుబడి పెట్టటానికి ప్రోత్సాహమిచ్చే ఒక ఒడంబడికపై వాషింగ్టన్‌లో ఇండియా, అమెరికాలు సంతకాలు చేశాయి.

అమెరికా ప్రభుత్వం తాలూకు సమీప ప్రాచ్యం, దక్షిణాసియా వ్యవహారాల శాఖ ఉప మంత్రి జి. లేవిస్ జోన్స్, అమెరికాలో ఇండియా రాయబారి కార్యాలయంతాలూకు ఛార్జ్ డి అఫెయిర్స్ అయిన డి. ఎన్. ఛటర్జీ దీనిమీద సంతకాలు చేశారు. 1957 సెప్టెంబర్‌లో జరిగిన కన్వర్టిబిలిటీ గ్యారంటీ ఒడంబడికకు సవరణగా ఈ ఒడంబడిక జరిగింది దీని ప్రకారం అమెరికన్ పెట్టుబడిదారులు ఇండియాలో నెలకొల్పిన వ్యాపార సంస్థలను ఇండియా ప్రభుత్వం వశపరచుకోవడమే జరిగితే అందువల్ల వ్యాపారస్థులకు వచ్చే నష్టాన్ని అమెరికా ప్రభుత్వం డాలర్లలో ఇచ్చేటట్లు ఈ వ్యాపారస్థులు ప్రీమియం చెల్లించి తమ సంస్థలను ఇన్సూర్ చేసుకోవచ్చు.

అమెరికన్ వ్యాపారస్థుల సంస్థలను వశపరచుకొన్న పక్షంలో వారికితగు పరిహారం ఇండియా ప్రభుత్వం ఇచ్చేటట్టుగా ఇదివరలో చాలా కాలం నుంచి చట్టాలు ఉండనే ఉన్నాయి. అయితే, ఈ పరిహారం డాలర్ల రూపంలో వస్తుందని ఇప్పుడు అమెరికా ప్రభుత్వం కూడా ఈ ఒడంబడిక ద్వారా గ్యారంటీ ఇస్తున్నది.

1957 సెప్టెంబర్ 19 వ తేదీన మొదటి ఒడంబడిక జరిగినప్పటి నుంచి ఇండియాలో అమెరికా పెట్టుబడి గ్యారంటీ ప్రోగ్రాం అమలులోఉన్నది. దాని ప్రకారం ఇండియాలో అమెరికన్‌లు పెట్టుబడి పెట్టిన ధనాన్ని, వారికి వచ్చిన లాభాలు మొదలైన వాటిని తిరిగి డాలర్లలోకి మార్చుకో వచ్చును.

ఇండియాలో కన్వర్టిబిలిటీ ఒడంబడిక అమలులోకి వచ్చింది మొదలు అమెరికా ప్రభుత్వం ప్రయివేటు వ్యాపారస్థులకు మొత్తం 65 లక్షల డాలర్ల మేరకు గ్యారంటీలు ఇచ్చింది. అయితే ఇంతవరకు ఒక్క వ్యాపారస్థుడు కూడా ఈ గ్యారంటీని పురస్కరించుకొని డబ్బుతీసుకోలేదు.

ధనాన్ని పెట్టుబడి పెట్టటం, సరకులు పంపడం, పేటెంట్లుపుచ్చుకొనడం, పని చేయడం మొదలైన వాటిలో అమెరికన్ వ్యక్తిగాని, సంస్థగాని ఏ దేశం విషయంలో అయినా సరే అమెరికా ప్రభుత్వం నుంచి గ్యారంటీ పొందవచ్చును. అయితే అది ఈ కార్యక్రమాన్ని అంగీకరించిన దేశమై ఉండాలి.

పెట్టుబడి గ్యారంటీ కార్యక్రమాన్ని అమెరికా అంతర్జాతీయ సహకార కార్యాలయం వారు పరస్పర భద్రతా కార్యక్రమంలో ఒక భాగంగా నిర్వహిస్తున్నారు అమెరికాతో సహకరించే దేశాలలో ప్రయివేటు అమెరికన్ వ్యక్తులు ధనాన్ని పెట్టుబడి పెట్టడం కోసం ఈ కార్యక్రమం ఉద్దేశింపబడింది.

విదేశాలకు తంతి ద్వారా ఆరు లక్షల పదాల ప్రసారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13

అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ భారత పర్యటన సందర్భంగా ఇక్కడ నెలకొల్పిన ప్రత్యేక సెంట్రల్ ప్రెస్ కార్యాలయం నుంచి ఆరు లక్షల పదాలను విదేశాలకు కేబుల్ (తంతి) ద్వారా పంపారు.

గత సంవత్సరం పొడుగునా పంపిన పదాలన్నీ కలిపినా ఇంతకు మించలేదు

విదేశాలకు పంపిన రేడియో ఫొటోల సంఖ్యకూడా సంవత్సరం పొడుగునా పంపినన్ని ఉన్నాయి

ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తంతి కార్యాలయ సిబ్బందిని ఐసెన్‌హోవర్ కార్యదర్శి శ్రీ హాగర్టీ ఒక సందేశంలో అభినందించారు.

మిన్నెసోటా విశ్వవిద్యాలయం

భారత, దక్షిణ ఆఫ్రికా పరిశోధనా కేంద్రం స్థాపన

మిన్నియా పాలిస్ (మిన్నెసోటా), డిసెంబర్ 12

మిన్నెసోటా విశ్వవిద్యాలయంలో దక్షిణాసియాను గురించి ఎన్నో పుస్తకాలు గల ఏమ్స్ గ్రంథాలయం ఏర్పాటు చేయడం వల్ల అధ్యాపక శిక్షణ పరిశోధనలనిమిత్తం 25,000 డాలర్ల గ్రాంటులు వల్ల భారత దేశాన్ని గురించి, తదితర దక్షిణాసియా దేశాలను గురించి ఇతోధికంగా తెలుసుకోడానికి వీలవుతుంది.

అమెరికాలో మిషిగన్, షికాగో, పెన్సిల్వేనియా, కాలిఫోర్నియా, విస్కాన్సిన్ విశ్వవిద్యాలయాల్లో కూడా భారతదేశాన్ని గురించి సవిస్తారంగా బోధన, పరిశోధనలు జరుగుతున్నవి.

మిన్నెసోటా విశ్వవిద్యాలయంలో దక్షిణ ఆసియా పరిశోధనా కేంద్రం స్థాపించటానికి ఆ బహుమానాలు పునాదిగా ఉంటాయి.

అమెరికాలో భారతదేశాన్ని గురించిన గ్రంథాలు, పత్రికలు, ఇతర ప్రచురణలు విరివిగా గల ప్రయివేటు గ్రంథాలయాలలో ఏమ్స్ సౌత్ ఏషియా లైబ్రరీ ఎంతో ప్రసిద్ధికెక్కినదని ఆ విశ్వవిద్యాలయంవారు ప్రకటించారు. సెయింట్ పాల్స్ (మిన్నెసోటా) నగరంలో ఒక గ్రంథ ప్రచురణ కర్త ఛార్లెస్ లెస్లీ ఏమ్స్ గత 50 సంవత్సరాలుగా సేకరించిన అనేక అమూల్య గ్రంథాలు అందు గలవు.

వీటిని యూనివర్శిటీకి మార్చినప్పుడు దక్షిణ ఆసియా గురించి విజ్ఞానం ఆర్జిస్తున్న విద్యార్థులకు ఉపకరించేలాగున ప్రత్యేకంగా ఆ గ్రంథాలను అమరుస్తారని కూడా ఆ ప్రకటనలో ఉన్నది.

గ్రాడ్యుయేట్లు, అండర్ గ్రాడ్యుయేట్లకు పనికి వచ్చే రీతిగా ఆ విశ్వవిద్యాలయానికి, తమవద్దగల దక్షిణ ఆసియాకు సంబంధించిన పుస్తకాలనూ, ఏమ్స్ పరిశోధనా గ్రంథాలనూ సమకూర్చ ఆలోచనకూడా ఉంది.

లూయీ డబ్ల్యు. అండ్ మాడ్ హిల్ ఫామిలీ ఫౌండేషన్ ఏడాదికి 5,000 డాలర్ల చొప్పున అయిదేళ్ళ వరకూ ఇచ్చే గ్రాంటు దీనికి లభించిన రెండవ బహుమానం.

"భారతదేశం లేదా దక్షిణ ఆసియా గురించి పరిశోధనలు జరిపే కేంద్రాభివృద్ధిలో ప్రముఖ పాత్రలు నిర్వహించేందుకు తగిన విజ్ఞానమూ, తమతమ విద్యా రంగాల్లో ప్రత్యేక శిక్షణ, పరిశోధన, అనుభవమూ విశ్వవిద్యాలయ అధ్యాపకులు పొందేటందుకు" ఈ గ్రాంటును గ్రాడ్యుయేట్ స్కూల్ డీన్ తదేశానుసారం ఆ విశ్వవిద్యాలయంలో పర్మనెంటు చేయబడిన అధ్యాపకుల క్రింద ఖర్చుపెడతారు.

దక్షిణ ఆసియాకు సంబంధించిన ఉన్నత విద్యను గురించి డీన్ బ్లైజన్ ప్రస్తావించి "భారతీయ చరిత్ర, రాజకీయాలు, అంతర్జాతీయ సంబంధ బాంధవ్యాలు, భూగోళ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, భాషలు, కళలు మొదలైన రంగాల్లో తీవ్ర పరిశోధనలు జరపాలని ఈ విశ్వవిద్యాలయం భావిస్తున్నది" అన్నారు.

"చేయ వలసిన పని ఇంకెంతో ఉన్నది. మా విశ్వవిద్యాలయం గ్రంథాలయాల్లో ప్రస్తుతం ఉన్న గ్రంథాలూ ఏమ్స్ గ్రంథాలయంలోని గ్రంథాలనూ మేము సమగ్రంగా వినియోగించుకొనేటందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం

"మిన్నెసోటా యూనివర్శిటీలో దక్షిణ ఆసియా పరిశోధన కేంద్రం స్థాపించేటందుకు తగిన సహాయమూ సలహాలు పొందే నిమిత్తం అమెరికాలోని ఇతర విశ్వవిద్యాలయాలను "సౌత్ ఏషియా స్టడీ సెంటర్ ప్లానింగ్ కమిటీ" సభ్యులలో ఒకరు ప్రస్తుతం సందర్శిస్తున్నారు. అని గ్రాడ్యుయేట్ స్కూలు డీన్ అన్నారు.

ముఖ్య మంత్రి ద్వితీయ కుమార్తె వివాహం

హైద్రాబాద్, డిసెంబర్ 13

ఆంధ్ర ముఖ్యమంత్రి డాక్టర్ నీలం సంజీవ రెడ్డిగారు తమ రెండవ కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి నీరదను, నెల్లూరు డాక్టర్ డి. వి. సుబ్బారావుగారి కుమారుడు డాక్టర్ సత్యనారాయణకు ఇచ్చి తిరుచానూరు (తిరుపతి) లో 26వ తేదీ ఉదయం 9-01 లకు దేవస్థానం సత్రంలో వివాహం చేయనున్నారు. అతిథిసత్కార విందు 27 వ తేదీ సాయంత్రం 7 గంటలకు హైద్రాబాద్‌లో ముఖ్య మంత్రి భవనంలో జరుగుతుంది. వివాహ సందర్భంలో కట్నాలు, బహుమతులు స్వీకరించబడవని శుభలేఖలలోనే ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం జిల్లా పరిషత్తు అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ జలగం వెంగళరావు.

కేరళ ఎన్నికలకు కమ్యూనిస్టుల సన్నాహాలు

30 మంది స్వతంత్రులను సమర్థిస్తారట

మధుర, డిసెంబర్ 13

కేరళ ఎన్నికలలో 30 మంది స్వతంత్రులను, కొద్ది మంది సోషలిస్టులను కమ్యూనిస్టు పార్టీ సమర్థించ గలదనీ, మిగతా అన్ని స్థానాలలోనూ కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు పోటీ చేయగలరనీ ఇటీవల కేరళ పర్యటన చేసిన శ్రీ పి. రామమూర్తి నేడు యిక్కడ అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించటానికిగాను బుధవారంనాడు కేరళ వెళ్ళగలనని ఆయన వెల్లడించారు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త

ఉస్మాన్ గంజ్, హైద్రాబాద్ ఆం.ప్ర.
ఫోన్: నెం. 4255

సోమవారం, 14-12-59

సన్న బియ్యము	75-0-0	88-0-0
దొడ్డుబియ్యము	53-8-0	55-8-0
అక్కుల్లు బి॥	55-0-0	57-0-0
19నెం. బియ్యము	56-0-0	60-0-0
తెల్ల జొన్నలు	51-0-0	53-0-0
చట్టి ,,	39-0-0	42-0-0
పచ్చ ,,	39-4-0	—
పసుపు	108-0-0	118-0-0
ఎర్రకందులు చి॥	43-12-0	44-12-0
పెసలు	43-4-0	49-0-0
మినుములు	46-0-0	51-8-0
శనగలు	40-0-0	42-0-0
ఉలవలు	31-0-0	---
శెట్లము	39-8-0	68-0-0
మిర్చి	160-0-0	290-0-0
చింతపండు	150-0-0	211-0-0
ఉల్లిగడ్డ	28-0-0	30-12-0
గోధుమలు	85-0-0	92-0-0
మక్క గోధుమలు	81-0-0	82-0-0
కుసుమలు	54-8-0	—
నువ్వులు	95-0-0	105-0-0
ఇలాతిపలుకు చి॥	68-0-0	—
ఇలాతిపలుకు పె॥	88-0-0	89-0-0
ఆముదాలు	67-9-0	—
పత్తిగింజలు	36-0-0	41-0-0
నూనె	17-5-0	17-6-0
కందిపప్పు పె॥	80-0-0	81-0-0
కందిపప్పు చి॥	60-0-0	70-0-0
మినప పప్పు	68-8-0	71-8-0
పెసర పప్పు	69-0-0	71-8-0
శనగ పప్పు	46-0-0	49-0-0
సిరిశనగ పప్పు	75-0-0	76-0-0
లంక పప్పు	46-0-0	50-0-0
ధనియాలు	116-4-0	123-12-0
ఇలాతికాయ	60-0-0	64-0-0

దెబ్బడ భూమయ్య నారాయణ

వెండి, బంగారం నగల వర్తకులు

సిద్ధిఅంబర్ బజార్, హైద్రాబాద్—ద.

తేజాపు బంగారం	123-50
కిసాన్ మార్క్ బిళ్లలు	123-75
వెండి తు॥ 100 కి॥	206-00
వెండి తు॥ 1 కి॥	2-09
నవరత్న	81-00

చాకలి సోడా కొరత

న్యూఢిల్లీ, డిసెంబర్ 13

చాకలి సోడా, బట్టలకు పెట్టే నీలి మందుల సరఫరా పరిస్థితులను సుకరం చేసేందుకు భారత ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని కేంద్ర పారిశ్రామిక మంత్రి, శ్రీ మనూ భాయ్ షా గత వారం లోక్ సభలో శ్రీ వి. వి. నాయర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ప్రభుత్వ వ్యాపార సంస్థ సోడా ఉప్పును పెద్ద మొత్తాలలో సేకరించిందనీ అందులో చాలా భాగం చిన్న తరహా వాడకం దార్లకూ, బజారులలో అమ్మకం నిమిత్తమూ విడుదల చేయబడుతోందనీ శ్రీ షా తన సమాధానంలో పేర్కొన్నారు. స్వదేశంలో ఉత్పత్తికూడా నానాటికీ పెరుగుతోందనీ, వచ్చే ఆరు మాసాలలోనూ బెనారస్‌లో ఒకటీ, పోర్ బందర్‌లో ఒకటీ మొత్తం రెండు సోడా ఉప్పు ఫ్యాక్టరీలు నెలకొల్ప బడగలవనీ శ్రీ షా వెల్లడించారు.

గ్రామ పంచాయితీల రబ్బరుస్టాంపుల సెట్టుకు ప్రత్యేక కన్సెషను

సుందర అండ్ కో

సుల్తాన్ బజార్, హై. ఫోన్: 816
జిల్లాల ఆర్డర్లు వి. పి. పి. ద్వారా.

ప్రతివాది హాజరగుటకు ప్రకటన

ఖమ్మం జిల్లా జడ్జిగారి కోర్టులో
ఓ. పి. నెం. 12/59

బొట్టు కోటయ్య ..... వాది
బొట్టు కమలావతి అనే కళావతి.... ప్రతి వాది

విషయం: విడాకులుకై దరఖాస్తు

బొట్టు కమలావతి అనే కళావతికి, భర్త కోటయ్య, వయస్సు 21, నివాసం తుంబూరు గ్రామం, మధిర తాలూకా, ఖమ్మం జిల్లా.

పైన తెలిపిన పేరు గల వాది విడాకులు కోసం ఈ కోర్టులో ఒక దరఖాస్తును దాఖలు చేశాడు. సదరు దరఖాస్తు రిజిష్టరు కాబడినది. వాది అనేక పర్యాయములు సమన్లను నీకు జారీ చేయించాడు. కాని నీవు మనః పూర్వకంగా వాటిని స్వీకరించ లేదు. అందుచేత ఇందు మూలముగా నిన్ను ఆదేశించడమేమనగా, ఈ కోర్టులో 17-12-1959 న ఉదయం 10-30 గంటలకు స్వయంగా గాని లేక నీ తరపున ప్లీడరు ద్వారా గాని హాజరు కావలెను. లేని పక్షంలో కేసు నీ పరోక్షంలో విచారించబడి తీర్పు చెప్ప బడును.

ఆదేశానుసారం
(సం) పి. శ్రీరామచంద్రరావు
బి. ఏ., ఎల్ ఎల్. బి.,
వాది తరపు ప్లీడరు

బట్టలకు పెట్టే నీలిమందు సన్నలు విషయమై ప్రజల వద్దకు కొన్ని అభ్యర్థనలు వచ్చాయనీ, సరఫరా పరిస్థితిని మరుగు పరిచేందుకుగాను జరుగుతున్న లైసెన్సింగు కాలంలో యీ సరుకును దిగుమతి చేసేందుకు ఏర్పాట్లు చేయబడ్డాయనీ కూడా కేంద్ర మంత్రి తన సమాధానంలో వివరించారు.

కోయంబత్తూరులో మా నూతన భవనం

★

అధికంగా మీ సేవ చేయడానికి నేడు

1959 డిసెంబర్ 15

ప్రారంభించబడుతోంది.

సేఫ్ డిపాజిట్ లాకర్లు లభించును

కెనరా బ్యాంక్ లిమిటెడ్

(వ్యవస్థాపన: 1906)

ఎడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం, బెంగుళూరు-2

ది సిర్పుర్ లిమిటెడ్

సిర్పూర్-కాగజ్ నగర్ (సెంట్రల్ రైల్వే)

—: మేనేజింగ్ ఏజం

బిర్లా బ్రదర్స్ ప్రయివే

మామూలు సహజసిద్ధమైన సిల్కుకి

రీతిని అసిటేట్ రేయిన్ నూలును,

విలక్షణంగా తయారు చేసే ఆ

పరిశ్రమలో అగ్రగణ

సుందరమైనవి * మ

తేలికైనవి * ప్ర

తూర్పు దేశాలలో ఎక్కడా కు

సిల్కును తయారు చేసే ఫ్యాక్టరీ

ధంతాక్స్ "బి.బి." సబ్బు మీకు 50% పొదుపు చేయుటలో సహకరిస్తుంది



చాలపెద్ద పరిమాణము
"బి.బి." బరువు 20 తులములు. మీకు 25% ఎక్కువ సబ్బు ఏమీ అదనపు ఖర్చు లేకుండా లభిస్తుంది.

ఉతుకుపని భాగుగాఅవుతుంది
"బి.బి." బట్టలను బాగుగా శుభ్రపరస్తుంది. దానితో బట్టలు తళతళ లాడుతూ ఉంటాయి.

చాలకాలము వస్తుంది.
"బి.బి." త్వరగా అరిగిపోదు. ప్రతి బిళ్ల చాల దుస్తులను శుభ్రపరుస్తుంది.

బట్టలు పాడవవు
"బి.బి." సౌమ్యముగా పని చేస్తుంది. దానితో రంగులు వెలిసిపోవు మరియు చాల కాలము మన్నుతాయి.

మీ డబ్బుకు మంచి సరుకు

నకిలీ సరుకును చూసి మోసపోకండి

గ్యారంటీ

"బి.బి." సబ్బును వేడే వాడండి. మీకు నచ్చక పోతే సబ్బు తిరిగి యిచ్చేస్తే వ్యాపారి మీ డబ్బును వాపసు యిస్తాడు.

ధంతాక్ సబ్బుల యితర రకములు:
లాల్‌పాన్ సబ్బు (బిళ్ల మరియు బారు) లాల్‌పాన్ కార్బాలిక్ సబ్బు
ధంతాక్ అండ్ కంపెనీ, బొంబాయి 23

తుపాకుల వేలం అమ్మకం

దిగువ తెలిపిన తుపాకులు, తదితర వస్తువులు 1959 డిసెంబరు 29వ తేదీన పగలు 10-30 మరియు 4-00 గంటల మధ్యన బహిరంగవేలంలో హైదరాబాద్‌లో పెట్లబురుజులో సిటీ ఆరమ్స్ రిజిర్వు హెడ్ క్వార్టర్స్ ఆరమ్స్ డంప్ వద్ద అమ్మబడును,

1. ఎమ్ ఎల్. తుపాకులు..., 2517 (రిపేరు చేసుకోదగిన స్థితిలోనున్నవి. స్థానిక తయారీ.)
2. 16 బోర్ ఎస్ బి. తుపాకులు....8 (రిపేరు చేసుకోదగిన స్థితిలో నున్నవి విదేశీ తయారు.)
3. 16 బోర్ డి బి తుపాకులు...5 —డిటో—
4. 25 బోర్ పిస్తోలు (లెదర్ కేసుతో 12 కార్టు రిజెక్స్‌తో) ...1 మంచి స్థితిలో నున్నది.
5. బ్రాస్ పీసెస్-ఉజ్జాయింపున 2 మణుగులు.
6. లెదర్ పీసెస్.

పైన తెలిపిన ఆయుధాలకు లైసెన్సులుగలవారు మాత్రమే వేలంలో పాల్గొనాలి.

విజయవంతంగా వేలం పాటలో నెగ్గిన వ్యక్తి అక్కడికక్కడే పూర్తి పాట మొత్తాన్ని చెల్లించి ఆయుధాలను గొని పోలేని పక్షంలో నూటికి 25 వంతుల చొప్పున పాట మొత్తాన్ని ముందు బయానాగా చెల్లించి మిగిలిన మొత్తాన్ని వేలం జరిగిన తేదీ నుంచి ఒక నెలలోగా చెల్లించిన తర్వాత ఆయుధాలను తీసుకు పెళ్ళాలి ఈ విధంగా మిగిలిన మొత్తాన్ని నెలలోగా చెల్లించనట్లయితే ముందుగా ఇచ్చిన బయానా మొత్తం ప్రభుత్వ పరం అవడమే గాకుండా, ఆయుధాలను తిరిగి వేలం వేసినప్పుడు మొదటి వేలం పాటలో కంటె తక్కువ ఖరీదు వచ్చినట్లయితే ఈ రెండు పాటల మొత్తాలకు ఉండే భేదాన్ని మొదటి పాటలో నెగ్గిన వ్యక్తి ప్రభుత్వానికి చెల్లించాలి.

హైదరాబాద్ పోలీసు కమిషనర్ వారు ఏ కారణం తెలుపకుండానే ఏ ఆయుధాన్నైనా గాని, అన్ని ఆయుధాలను గాని లేక ఇతర వస్తువులను గాని అత్యధికంగా పాడినా, పాడక పోయినా వేలంలో అమ్ముకుండా నిలిపి వేయడానికి సర్వాధికారాలను వారు కలిగి ఉన్నారు.

(సం) ఎమ్. అబ్దుల్లాఖాన్ ఐ. పి. ఎస్.,
పోలీస్ డిప్యూటీ కమిషనర్
హైదరాబాద్ సిటీ ఆరమ్డు రిజర్వ్ హెడ్ క్వార్టర్స్.

హైదరాబాద్ (ఆం. ప్ర.)
తేది 4-12-1959.

సరిహద్దుపై లో చర్చలు ప్రారంభం

రావల్పిండి, డిసెంబర్ 13

పశ్చిమ సరిహద్దులను గూర్చి వచ్చే నెలారంభంలో భారత, పాకిస్తాన్ దేశాల మధ్య మంత్రుల స్థాయిలో జరిగే చర్చలలో ఎల్లల నిబంధనలు గూర్చి ప్రస్తావన రాగలదని తెలుస్తున్నది.

జనవరి నెల నాల్గవ తేదీన చర్చలు ప్రారంభం కాగలవనీ, లాహోర్ లో ఎక్కువ భాగం చర్చలు జరుగుతాయనీ తెలుస్తున్నది.

పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి అంతరంగిక వ్యవహారాల మంత్రి లెఫ్టినెంట్ జనరల్ షేక్ నాయకత్వం వహిస్తారు భారత ప్రతినిధి వర్గానికి సర్దార్ స్వరణ్ సింగ్ నాయకత్వం వహిస్తారు.

మధ్య ప్రదేశ్ సిబ్బంది సమ్మె

జబల్పూర్‌లో 15 మంది అరెస్టు

భోపాల్, డిసెంబర్ 13

మధ్యప్రదేశ్ ప్రభుత్వ నిషేధ ఉత్తరువులను ధిక్కరిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె ఐదవ రోజులో పడింది. భోపాల్ లో రెండవ తరగతి సిబ్బంది గూడా నేడు సమ్మెదారులతో జేరారు. నూతనంగా నిర్మించబడిన ప్రభుత్వ సిబ్బంది కాలనీ తంత్యాతోప్ నగర్ లో రామ్ ధున్ ప్రార్థనలతో ప్రభాతభేరీ జరిగింది.

జబల్ పూర్ లో నిరశనవ్రతం ప్రారంభించిన ఆరుగురితోసహా మొత్తం 15 మంది మూడవ తరగతి ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేశారు.

సారస్వత పరిషత్తు పరీక్షలు

హైదరాబాద్, డిసెంబర్ 13

ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాథమిక, ప్రవేశ, విశారద పూర్వోత్తర భాగ పరీక్షలు 1960 జనవరి 17, 18, 19 అది, సోమ, మంగళ వారాలలో జరుగుతాయి. ప్రతి రోజు రెండు ప్రశ్నపత్రాలు ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు ఉంటాయి.

పై పరీక్షల అనుమతి పత్రాలు జనవరి మొదటి వారంలో ఆయా కేంద్ర నిర్వహణాధికారులకు పంపబడుతాయి. అంటే నగరాల పరిషత్ పరీక్షార్థులు తమ అనుమతి పత్రాలను ప్రధాన కార్యాలయం నుండే పొంద వచ్చును.



పంచెట్ డామ్‌కు గత రెవ తేదీన లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరిగిన సమయంలో ఏర్పాటు చేయబడిన సభలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తున్న దృశ్యం. ఈ డామ్‌కు డి. వి. సి. ప్రాజెక్టుకు చెందిన రోబన్ మాఝీ, బుధ్నీ మాఝీ అనే ఇద్దరు కార్మికులు ప్రారంభోత్సవం జరిపారు.

భండారాలో ఆయుధ నిర్మాణ కర్మాగారం

లోక్‌సభలో రక్షణ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14.

భండారాలో ఆయుధ నిర్మాణ కర్మాగారాన్ని నెలకొల్పే విషయానికి ప్రాధాన్యత నిచ్చి, తగు చర్యలు తీసుకొనబడుతున్నాయని రక్షణ మంత్రి శ్రీ మీనన్ నేడు లోక్ సభలో శ్రీ డి. సి. శర్మ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

దీనికి సంబంధించిన ఇతర వివరాలను వెల్లడించడం ప్రజా క్షేమం దృష్ట్యా వాంఛనీయం కాదని కూడా ఆయన అన్నారు.

మరో ప్రశ్నకు సమాధానం చెపుతూ ఈ సంవత్సరంలో ఆయుధ నిర్మాణ కర్మాగారాలలో ఉత్పత్తి నూటికి 25 పాలు పెరిగిందని అన్నారు. 1959-60 సంవత్సరంలో విదేశాల నుంచి 26.51 కోట్ల రూపాయల ఆయుధ పరికరాలు దిగుమతి చేసుకొనబడ్డాయనీ, ప్రస్తుతం ఉన్న కర్మాగారాలలో ఒక పథకం ప్రకారం కొత్త యంత్రాలను ప్రవేశపెట్టి ఉత్పత్తిని పెంచడానికి చర్యలు తీసుకొనబడుతున్నాయనీ ఆయన అన్నారు.

150మందితో బహిరంగ సభ

హైదరాబాద్, డిసెంబర్ 13

నిన్న మొన్న ప్రతాప్ గిట్టి కోటిలో జరిగిన తెలంగాణా మహా సభలలో 35 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. రెండవ రోజు సాయంత్రం జరిగిన బహిరంగ సభకు 150 మంది ప్రజలు హాజరయ్యారు.

ఆకాశవాణి ద్వారా చైనాకు సమాచారం వెల్లడి

శ్రీ కేస్కర్ ఖండన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

ఆకాశవాణి విదేశ వార్తా విభాగంలో పని చేసే చైనా జాతీయుల ద్వారా కొన్ని విషయాలు చైనా రాయబార కార్యాలయానికి వెల్లడైనవి విషయం నిజమేనా అని ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ సమాచార శాఖా మంత్రి శ్రీ కేస్కర్ నేడు రాజ్యసభలో అటువంటి చేరవేత ఏమీ జరగడం లేదని ఖండించారు.

ఈ చైనా ఉద్యోగులు దలైలామా రాక వార్తను చైనా రాయబార కార్యాలయానికి ముందుగా అందజేసి, ఆ వార్తను చైనా ముందుగా ప్రచారం చెయ్యడానికి వీలు కలిగించిన విషయం వాస్తవమేనా అని శ్రీ ఫణిగ్రాహి ప్రశ్నించారు.

ఆకాశవాణికి వార్తలు వార్తా సంస్థలనుంచే వస్తాయనీ, అందువల్ల అవి అంతకుముందే ఇతరులకు తెలిసినవై ఉంటాయనీ శ్రీ కేస్కర్ జవాబు చెప్పారు.

ఆకాశవాణి చైనా విభాగంలో 7 మంది చైనావారు పనిచేస్తున్నారనీ, ఈ విభాగం నిర్వాహకునిగా కూడా ఒక భారతీయుడు నియమింపబడ్డాడనీ శ్రీ కేస్కర్ వివరించారు.

దలైలామా కోసం 3 లక్షల ఖర్చు

లోక్ సభలో ఉప మంత్రిణి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

గత అక్టోబర్ నెలా ఖరు వరకు దలైలామాకు, ఆయన బృందానికి మొత్తం 2,93,871 రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని లోక్ సభలో శ్రీమతి లక్ష్మీ మీనన్ శ్రీ బసవపున్నయ్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అదే కాలంలో టిబెట్ శరణార్థులకు సుమారు 24 లక్షలు ఖర్చయినదని కూడా ఆమె వెల్లడించారు.

బొంబాయికి దలైలామా రాక

బొంబాయి, డిసెంబర్ 14

ప్రస్తుతం దేశంలోని బౌద్ధ క్షేత్రాలను దర్శిస్తున్న దలైలామా నేడిక్కడకు వచ్చారు. ఆయనకు స్టేషన్‌లో బొంబాయి ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి స్వాగత మిచ్చారు. స్టేషన్‌లో జన సంఘం సభ్యులు కూడా ఆయనకు స్వాగత మిచ్చారు. వార్లీలోని బౌద్ధ దేవాలయాన్ని కూడా ఆయన సందర్శించారు.

క్షిపణుల ఉత్పత్తిలో బ్రిటన్, ఫ్రాన్స్‌ల మధ్య సహకారం

లండన్, డిసెంబర్ 13

అధునాతన విమానాలను, క్షిపణులను ఉత్పత్తి చేయటంలో బ్రిటన్ ఫ్రాన్స్ దేశాలు సమైక్యంగా కృషి చేయగలవని నిన్న ఇక్కడ ప్రకటించారు.

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita, Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road, Hyderabad.

విజయనగర ప్రాంతంలో భూకంపాలు

పరిశీలనకై నిపుణుని నియామకం

హైదరాబాద్, డిసెంబర్ 14

విశాఖ జిల్లా విజయనగర ప్రాంతంలో ఈ మధ్య వచ్చిన భూకంపాల కారణాలను పరిశీలించి నివేదిక పంపవలసిందిగా భూగర్భ శాస్త్ర పరిశీలనాశాఖకు చెందిన డాక్టర్ మధుసూదనరావును కోరినట్లు అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి శ్రీ రంగా రెడ్డి నేడు వివరించారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ రంగారెడ్డి ఈ వివరాలను తెలియ చేశారు.

ఈ సువత్సరం ఆగస్టు, సెప్టెంబర్ నెలలలో ఆ ప్రాంతంలో 24 సార్లు భూమి కంపించిందనీ, 1953 లోనూ, 60 సంవత్సరాల పూర్వమూ ఇటువంటి భూకంపాలు ఆ ప్రాంతంలో వచ్చాయనీ మంత్రి వివరించారు. 1953 భూకంపాల నివేదికలో ఇవి భూమి సర్దుబాటు వల్ల కల్గిన సాధారణ కంపాలని పేర్కొన బడిందని శ్రీ రెడ్డి అన్నారు ప్రస్తుత కంపాలను గురించి కూడా కేంద్రాధికారులకు తెలియపరచి, జవాబుకు ఎదురు చూస్తున్నామని ఆయన అన్నారు.

ఐసెన్‌హోవర్ చిన్ననాటి కోర్కె

ఆగ్రా, డిసెంబర్ 13

తాజ్‌మహల్‌ను చూడాలనుకున్న ఐసెన్‌హోవర్ చిన్ననాటి కోర్కె నేడు తీరినది.

తాజ్‌మహల్ లోపల భాగాలను చూపిస్తున్న ప్రధాని నెహ్రూతో ఐసెన్‌హోవర్ ఇలా అన్నారు:

"కాకాసస్ రాష్ట్రంలో చదువుకొంటున్న చిన్నతనపు రోజులలో తాజ్‌మహల్‌ను గూర్చి విన్నాను. భారత పర్యటనలో ముఖ్యంగా చూడదలచుకున్న విశేషాలలో తాజ్‌మహల్ ఒక్కటి".

తాజ్‌మహల్‌ను చూసిన తర్వాత "అది నేను అనుకున్నంత కంటె ఎక్కువ అద్భుతంగా ఉన్నది" అని ఐసెన్‌హోవర్ అన్నారు.

దేశంలో భారీ యంత్రాల నిర్మాణం

లోక్‌సభలో వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

రాంచీలో ప్రభుత్వ యాజమాన్యంలో నిర్మించబడిన భారీ యంత్రాల నిర్మాణ కర్మాగారం ద్వితీయ దశలో భారీ డ్రిల్లింగు పరికరాలను ఉత్పత్తి చేస్తుందని ఉక్కు, గనుల శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జి. వి. సిద్దాన్హా శ్రీ నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా వివరించారు. దేశంలో భారీ డ్రిల్లింగు పరికరాల ఉత్పత్తికి ఒక ప్రణాళికను సూచించే సమిత్తి అనుభవం గల ఇంజనీర్ల కమిటీ ఒకటి ఏర్పాటు చేయబడిందని కూడా ఆయన అన్నారు.

యూర్కేలా దుక్క ఇనుము కొలిమి వల్ల నష్టం

లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

యూర్కేలాలో దుక్క ఇనుము కొలిమి సక్రమంగా పని చెయ్యనందువల్ల ప్రభుత్వానికి కలిగిన నష్టాన్ని గురించి లోక్‌సభలో నేడు సభ్యులు అనేక ప్రశ్నలు వేశారు. ఉక్కు, గనుల, ఇంధనాల శాఖామంత్రి పార్లమెంటరీ కార్యదర్శి జవాబు చెపుతూ ఈ సందర్భంలో నష్టాన్ని కచ్చితంగా అంచనా వెయ్యడం సాధ్యం కాదనీ, ఈ కొలిమి పూర్తిగా చెడిపోలేదనీ, ప్రారంభదశలో కొన్ని సాంకేతిక ఇబ్బందులు మాత్రమే కలిగాయనీ చిక్కులు కలిగి నష్టం కలుగుతున్నదనీ, ఈ చిక్కులకు బాధ్యులెవరో నిర్ణయించి తగు చర్యకై కొనబడగలదని అన్నారు.

సరిహద్దు వివాదంపట్ల నెహ్రూ విధానం

టిటో ప్రశంస

బెల్‌గ్రేడ్, డిసెంబర్ 13

ఇండో-చైనా సరిహద్దులలో యుద్ధానికి విలువ ఉండదని చైనా ఇప్పుడిప్పుడే గ్రహిస్తున్నదని మార్షల్ టిటో ఇక్కడ అన్నారు.

నిన్నరాత్రి జాగ్రెబ్‌లో ప్రసంగించిన సందర్భంలో ఆయన పై విధంగా వ్యాఖ్యానించారు. యుగోస్లావ్ రేడియో ప్రసారం చేసిన ఆయన ప్రసంగాన్ని టాంజుగ్ వార్తా సంస్థ ప్రకటించినది.

రెండు జర్మనీల మనుగడను గూర్చి వివాదం అప్రస్తుతమనీ, మరో సమస్య ఉన్నదంటే అది ఆసియాలో ఉన్నదనీ, అదే చైనా-ఇండియా సరిహద్దు వివాదమనీ ఆయన అన్నారు.

ఆసియాలో మరో ప్రపంచయుద్ధాన్ని రెచ్చగొట్టే అవకాశం ఉన్నప్పటికీ, ప్రధాని నెహ్రూ వాస్తవిక దృక్పథాన్ని అవలంబించారనీ, చైనీస్ సోదరులు ఇప్పుడిప్పుడే పరిస్థితిని అర్థం చేసుకొనగలుగుతున్నారనీ ఆయన అన్నారు

ఒక పొరుగు దేశంపై ఇట్టి విధానాలను ప్రయోగించటం అర్థరహితమన్న విషయాన్ని చైనీస్ గ్రహించాలని కూడా టిటో అన్నారు.

కమ్యూనిస్టుల దేశద్రోహకర చర్యలు

ఇంటింటికీ వెళ్ళి ప్రచారం చేయాలని అతుల్యఘోష్ ఉద్బోధ

కలకత్తా, డిసెంబర్ 13

కమ్యూనిస్టుల విదేశ భక్తిని నివారించడానికి ఇల్లిల్లూ తిరిగి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సేవకులు ప్రచార కార్యక్రమాన్ని పెద్ద యెత్తున ప్రారంభించాలని శ్రీ అతుల్యఘోష్ నేడిక్కడ ఉద్బోధించారు.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కమ్యూనిస్టు దేశ ద్రోహాన్ని తుదముట్టించడం ప్రజల బాధ్యత అని వారు ఉద్బోధించారు. ఐతే కమ్యూనిస్టు పార్టీని నిషేధించాలని మాత్రం వారు సూచించలేదు.

కాలింపాంగ్‌లో కొందరు భారతీయులే చైనా ఏజంట్లుగా పని చేస్తున్న ఉదంతాలు తన దృష్టికి వచ్చాయని శ్రీ అతుల్యఘోష్ ఆ సభలో అన్నారు.

చైనా దురాక్రమణకు బలియైన, గురియైన వారి కుటుంబాల సహాయార్థం నిధి ఏర్పాటు చేయ వలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

ఇతోధికంగా పాల ఉత్పత్తి

ఆసియా రాజ్యాల తక్షణ అవసరమని శ్రీ పాటిల్ ఉద్బోధ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

పాల ఉత్పత్తిని అధికం చెయ్యడం, వాటికి సక్రమమైన విక్రయ సౌకర్యాలను ఏర్పాటు చేసి కొన్ని గ్రామీణ ప్రాంతాలలో కొన్ని రుతువులలో అధికంగా ఉత్పత్తి అయ్యే పాలను పట్టణాలలో వినియోగించడం, ప్రస్తుతం ఆసియా రాజ్యాలను ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలలో ఒకటని ఆహార మంత్రి శ్రీ పాటిల్ నేడిక్కడ అన్నారు.

పాల ఉత్పత్తి, విక్రయం మొదలైన విషయాలకు సంబంధించిన ఆసియా రాజ్యాల నిపుణుల సమావేశానికి శ్రీ పాటిల్ నేడు ప్రారంభోత్సవం జరిపారు.

దేశంలో పాల ఉత్పత్తి పరిస్థితిని విస్తరింపచేసి ప్రస్తుతం ప్రభుత్వం తలపెట్టిన గ్రామీణ సహకార సంస్థలు పాల ఉత్పత్తిని అభివృద్ధి చెయ్యడానికీ, పశుపోషణా విధానాలను అనుసరించే విక్రయ సౌకర్యాలను అభివృద్ధి చెయ్యడానికి తోడ్పడగలవని ఆయన అన్నారు.

ద్వితీయ ప్రణాళికలో 50 పాల సేకరణ పథకాలను గ్రామాలలో అమలు జరిపామనీ, మిగతా సేకరణ కేంద్రాలను, రెండు పాల ఫ్యాక్టరీలను స్థాపించడానికి చర్యలు తీసుకున్నామనీ ఆయన అన్నారు

విశ్వవిద్యాలయాలపై కేంద్రం అధికారం

లోక్‌సభ స్పీకర్ సందేహం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

రాష్ట్రాల చట్టాల ప్రకారం స్థాపింపబడుతూ, కేంద్ర సహాయాన్ని పొందే విశ్వవిద్యాలయాల వ్యవహారాలతో కలుగజేసుకొనడానికి కేంద్రానికి అధికారం ఉందా అని లోక్‌సభలో స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రభుత్వ సభ్యులను ప్రశ్నించారు. అలహాబాద్ విశ్వవిద్యాలయం మూసివేత విషయంలో ప్రతిపాదింపబడిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ త్రోసివేశారు. అయినప్పటికీ, వాయిదా తీర్మానం దృష్ట్యా కాక, "దేశంలో అంటు వ్యాధిలా వ్యాపిస్తున్న ఈ విశ్వవిద్యాలయాల మూసివేత విషయంలో ఏదైనా సమాచారం చెప్పాలని నేను కోరుతున్నాను" అని ప్రభుత్వ సభ్యులను ఉద్దేశించి ఆయన అన్నారు.

ఆరు నెలల క్రితం ఒక సారి తాను ఇదే ప్రశ్నను వేశామనీ, యూనివర్శిటీ గ్రాంట్ల కమిషన్ వంటి కేంద్ర సంస్థల సహాయాన్ని పొందుతున్న విశ్వవిద్యాలయాలపై ఎటువంటి అధికారమైనా కేంద్రానికి ఉందా? లేదా? అన్న విషయాన్ని వివరించాలని ఆయన కోరారు.

విద్యాశాఖ ఉప మంత్రి శ్రీ శ్రీమాలి మాట్లాడుతూ మూసివేయబడిన లక్నో, అలహాబాద్ విశ్వవిద్యాలయాలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆజ్ఞాయితీలో ఉన్నాయనీ, వీటిపై కేంద్ర ప్రభుత్వానికి కాని, యూనివర్శిటీ గ్రాంట్ల కమిషన్‌కు కాని ఎటువంటి అధికారాలు లేవనీ అన్నారు ఈ సభలో ఈ విషయాలపై చర్చ జరుగకూడదని తాను అభిప్రాయ పడుతున్నట్లు కూడా ఆయన అన్నారు

9 మంది అలహాబాద్ విద్యార్థుల అరెస్టు

అలహాబాద్, డిసెంబర్ 14

అలహాబాద్ యూనివర్శిటీ విద్యార్థుల సమ్మె సందర్భంగా విద్యార్థి యూనియన్ అధ్యక్ష, ఉపాధ్యక్ష కార్యదర్శులతో సహా మొత్తం 9 మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి సమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 14

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యవర్గ సమావేశం ఈ నెల 27 వ తేదీని మధ్యాహ్నం 2 గంటలకు మండలి కార్యాలయంలో జరుగుతుంది డాక్టర్ డి. రంగాచార్యులు అధ్యక్షత వహిస్తారు.

[illegible], డిసెంబర్ 14

[illegible] పండల [illegible] వసూలు [illegible]

చండీగఢ్, డిసెంబర్ 14

కిర్నాల్ హత్య కేసు సందర్భంగా సస్పెండ్ చేయబడిన పోలీస్ అధికారులందరినీ తిరిగి ఉద్యోగంలో నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినది.

నేడే చూడండి! నేడే చూడండి!!

సాగర్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్ — మార్కండేయ వరంగల్

కృష్ణకుమారి, రమణమూర్తి, చలం, మిక్కిలినేని నటించిన

విశ్వ ప్రొడక్షన్స్ వారి

పెళ్లిమీద పెళ్లి

నిర్మాత దర్శకుడు బి. విఠల ఆచార్య

సంగీతం: రాజన్-నాగేంద్ర - రచన: జి. కృష్ణమూర్తి

— ఈస్ట్ ఇండియా రిలీజ్ —

డిసెంబర్ 18వ తేదీన విడుదల!

"అనార్కలి రామకృష్ణ," "భక్త మార్కండేయ" చిత్ర నిర్మాతలు సమర్పించు మరొక ఉత్తమ చిత్రం

విక్రమ్ ప్రొడక్షన్స్ వారి

మహిషాసుర మర్దని

దర్శకుడు: బి. ఎస్. రంగా

తారాగణం: జానకి, సంధ్య, సూర్యకళ, కుచల కుమారి, రాజశ్రీ, నాగయ్య, రాజ్‌కుమార్, ఉదయకుమార్

దిల్‌షాద్ హైదరాబాద్ [Nima] — ప్యారడైజ్ సికింద్రాబాద్ — తర్వాత చిత్రం రామా వరంగల్

— నవయుగ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

సెనిల్ బి. డి మిల్లీ సమర్పించు

ది టెన్ కమాండ్‌మెంట్స్

మెట్రో — ప్యారడైజ్ పిక్చర్ — విస్టావిజన్

దీపక్ - హైదరాబాద్. ఫోన్ నెం: 2697

ఆటల సమయాలు: 5-00, 9-15.

— హెచ్చింపు రేట్లపై —

7 వ సంయుక్త వారం!

శ్రీ సారథి స్టూడియోస్ వారి

భాగ్యదేవత

(సారథి స్టుడియో హైద్రాబాద్‌లో తయారుచేయబడినది)

ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30. గం.

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్-వరంగల్

(Trapix) — నవయుగ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

బసంత్ పిక్చర్స్ వారి

హనుమాన్ పాతాళ విజయం



నటీనటులు: గిరిజ, మహిపాల్, బి. ఎమ్. వ్యాస్, పాల్ శర్మ(హనుమాన్‌గా)

దర్శకుడు:- బాబూభాయ్‌మిస్త్రీ సంగీతం:- విజయభాస్కర్

ప్రభాత్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్ — లక్ష్మీ వరంగల్

ఆటల సమయాలు: 6-30, 9-30

[Nima] — చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ —

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము-చిట్ టెండర్ నోటీసు

పబ్లిక్ వర్క్స్ శాఖ రిజిష్టర్డు కంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధములయిన ఫర్ముల నుంచి ఈ దిగువ పేర్కొన్న పనికి సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును.

వ. నెం.	పని పేరు	కంట్రాక్టు మొత్తం (ఉజ్జాయింపు)	కంట్రాక్టు స్వభావం	బయానా సొమ్ము	కంట్రాక్టు కాలం	టెండరు ఫారము ఖరీదు
1.	హైద్రాబాద్ మెంటల్ హాస్పిటల్ యెఱ్ఱగడ్డలో భోజనశాల మరియు వంటశాల నిర్మాణం బేస్ మెంట్ లెవెల్ వరకు.	1,44,000/-	పీస్ వర్కు K-2	3,600/-	12 నెలలు	రూ. అ. పై. 15 – 00

1. 28-12-59 సా॥ 3 గం॥ వరకు టెండర్లు తీసుకొనబడును.
2. టెండర్లు 28-12-59 సా॥ 4 గంటలకు ఈ దిగువ సంతకం చేసిన అధికారిచే విప్పబడును.
3. 16-2-59 నుంచి 24-12-59 వరకు ఆఫీసు పని చేయు రోజులలో పై పనికి టెండరు ఫారములు పైన పేర్కొన్న ఖరీదుకు అమ్మబడును.
4. అగ్రిమెంటు బాండుపై సంతకం చేసిన 12 నెలల లోపుగా పని పూర్తి చేయవలయును.
5. ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికెట్టు చూపగల కంట్రాక్టర్లు మాత్రమే టెండర్లు పంప నర్హులు.
6. పై పని యం. డి యస్. యస్. పద్ధతిని అనుసరించి జరుగవలెను.

టి. వీర్నాథ్ రాయ్,

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైద్రాబాద్-దక్కన్.

గురువారం 17-12-59 న మధ్యాహ్నం 3-30 గంటలకు విడుదల!

ఆల్ ఇండియా పిక్చర్స్ వారి

జవానీకి హవా

తారాగణం: పద్మనందిమాల, ప్రదీప్ కుమార్, పూర్ణిమ, హెలెన్, అజిత్ మెహరా, [illegible]

దర్శకత్వం: [illegible] సాదిక్ సంగీతం: [illegible]

అశోక్ హైద్రాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

(Trupix) — [illegible] రిలీజ్ —

4 వ సంయుక్త వారం!

ఎమ్. ఎ. వి. పిక్చర్స్ వారి

ఆలుమగలు

తారాగణం: జగ్గయ్య, జానకి, గిరిజ, రమణారెడ్డి వగైరా

కమల్ హైదరాబాద్ — చిత్ర సికిందరాబాద్ — రామా వరంగల్

ఆటల సమయాలు: 6-00, 9-30

[Trupix] — ప్రభాత్ పిక్చర్స్ రిలీజ్ —

10 వ సంయుక్త వారం!

సాహితీ ఆర్ట్ వారి

బందరాముడు

రీగల్ హైదరాబాద్ — రాహత్ ముషీరాబాద్ — భారత్ మహబూబ్‌నగర్ — ప్రభాత్ నిజామాబాద్

(Nima) — పూర్ణ రిలీజ్ —